ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
మెదక్
20
శుక్రవారం 11 ఆగస్టు 2017



నులిపురుగులను నివారిద్దాం




- పిల్లలకు ఆరోగ్యకర జీవితాన్ని అందిద్దాం
- కలెక్టర్ భారతి హోళికేరి

4 లో

విద్యార్థులకు నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్న భారతిహోళికేరి

భూమి పుత్రులకు న్యాయం జరిగేనా?




చిలప్‌చెడ్ మండలంలో ఏర్పాటు చేసిన విద్యుత్ టవర్

హైటెన్షన్ టవర్ల ఏర్పాటులో రైతులకు అరకొర పరిహారం

- కాంట్రాక్టర్ల దగాపై 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన కలెక్టర్
- కోల్పోతున్న భూమికి ధర నిర్ణయించిన అధికారులు
- చాలా చోట్ల పూర్తయిన పనులు
- న్యాయస్థానాన్ని ఆశ్రయించే యోచనలో అన్నదాతలు

5

భారీ విద్యుత్ టవర్ల ఏర్పాటుతో సాగు భూమి కోల్పోతున్న రైతులకు అరకొర పరిహారం ఇచ్చి కాంట్రాక్టర్లు మోసానికి పాల్పడిన వైనంపై 'ఆంధ్రజ్యోతి' కథనానికి కలెక్టర్ స్పందించారు. నష్టపోతున్న భూములకు పరిహారం ఖరారు చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. కానీ ఇప్పుడు దాదాపు పనులన్నీ పూర్తయ్యాయి. కాంట్రాక్టర్లు దిగొస్తారా? లేదా అన్నది ప్రశ్నార్థకమే. నిబంధనల మేరకు తక్కువలో తక్కువ రూ.2.5 లక్షలు ఇవ్వాల్సి వున్నా.. ఎక్కడా కాంట్రాక్టర్లు అంత చెల్లించలేదు. అంతటా రూ.25 వేల నుంచి రూ.లక్ష లోపే ఇచ్చారు. పలు గ్రామాల్లో పంటలను ధ్వంసం చేసి మరీ టవర్లను నిర్మించారు. వారికి పైసా పరిహారం ఇవ్వలేదు. న్యాయమైన పరిహారం ఇస్తారో? లేదోననే అనుమానంతోనే హైకోర్టును ఆశ్రయించేందుకు అన్నదాతలు సిద్ధమవుతున్నారు.



వ్యక్తి చనిపోయినట్లుగా తయారు చేసిన ధ్రువీకరణ పత్రం

బతికుండగానే మరణ ధ్రువీకరణ!

- రెండెకరాల భూమి కోసం రెవెన్యూ సిబ్బంది మాయాజాలం
- మృతి చెందినట్లుగా పత్రాల తయారీ
- పాతీ కోసం దరఖాస్తు
- సూత్రధారులు వీఆర్వో, వీఆర్ఏ, పంచాయతీ కార్యదర్శులు
- గుట్టకిందిపల్లిలో వెలుగులోకి వచ్చినబడా మోసం

5 లో



మేమున్నాం..

- గణేశ్ ఉత్సవాలు ప్రశాంతంగా జరుపుకోవాలి
- ప్రజలకు ఆర్మీ పోలీసు భరోసా

6 లో

రేగోడులో కవాతు నిర్వహిస్తున్న ఆర్ఏఎఫ్, సీఆర్‌పీఎఫ్ దళాలు

అభివృద్ధిలో తెలంగాణ నంబర్‌వన్

- 21% అభివృద్ధి రేటుతో ముందున్నాం
- ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ



రామంతాపూర్‌లో ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావును సన్మానిస్తున్న స్థానిక నాయకులు

5 లో



పారిశ్రామికవాడ శాంతిభద్రతల
పరిరక్షణకు ప్రత్యేక చర్యలు

• పటాన్‌చెరు డీఎస్పీ సీతారాం

పటాన్‌చెరు: కొత్తగా ఏర్పడిన కీలకమైన పటాన్‌చెరు పారిశ్రామిక వాడ పోలీసు సబ్‌డివిజన్ పరిధిలో శాంతిభద్రతల పరిరక్షణకు ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని డీఎస్పీ సీతారాం తెలిపారు. పలు విషయాలపై ఆయన ఆంధ్రజ్యోతితో మాట్లాడారు.

పటాన్‌చెరు డీఎస్పీగా మీరు రూపొందించుకున్న ప్రణాళిక ఏమిటి?

పటాన్‌చెరు డివిజన్‌కు మొదటి డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించా. ఇక్కడ గతంలో కన్నా ఎక్కువగా తనిఖీలు నిర్వహించడం, అనుమానాస్పద వ్యక్తులను అదుపులోకి తీసుకుని ప్రశ్నించడం, పాతనేరస్తుల కదలికలపై కన్నేయడం తదితర చర్యలు తీసుకున్నాం. రాత్రివేళల్లో కాలనీలు, గ్రామాల్లో గస్తీని పెంచాం.

ట్రాఫిక్ భద్రత కోసం తీసుకున్న చర్యలు ఏమిటి?

జాతీయ రహదారిపై ట్రాఫిక్‌ను చక్కదిద్దాం. సిగ్నల్స్ ఏర్పాటు, రోడ్లను విస్తరించాలని జాతీయ రహదారుల అధికారులకు లేఖలు వ్రాశాం. జాతీయ రహదారిపై బీరంగూడా, పటాన్‌చెరు, ఇస్నాపూర్, ముత్తంగి, రుద్రారం గ్రామాల వద్ద ఎక్స్‌రోడ్లు, వైజంక్షన్‌లను మూసివేసి సింగిల్‌వేలను ఏర్పాటు చేయడం వల్ల ఎక్కడా ట్రాఫిక్ సమస్య తలెత్తడంలేదు.

ఈవ్‌టీజింగ్, అమ్మాయిల వేధింపులను ఎలా నియంత్రిస్తున్నారు?

ప్రత్యేక షీటీంలను ఏర్పాటు చేశాం. పలు ప్రాంతాల్లో మఫ్టీల్లో షీటీం సభ్యులు చురుకుగా పనిచేస్తున్నారు. ఈవ్‌టీజింగ్ కార్యకలాపాలలో చురుగ్గా పాల్గొంటున్న నాలుగు గ్యాంగ్‌లను అరెస్ట్ చేసి రిమాండ్ చేశాం. వేధింపులకు పాల్పడే వారిపై ధైర్యంగా మహిళలు పోలీసులకు ఫిర్యాదు చేయాలి.

దొంగతనాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు ఏమిటి?

పటాన్‌చెరు, ఐడీఏ బొల్లారం పారిశ్రామిక వాడల్లో మూతపడిన పరిశ్రమలను తనిఖీలు నిర్వహిస్తున్నాం. అసాంఘిక శక్తులకు అడ్డాలుగా మారకుండా చర్యలు తీసుకుంటున్నాం.

భూతగాదాలు, ఆర్థికపరమైన నేరగాళ్లను ఎలా అదుపు చేస్తున్నారు?

కొందరు వ్యక్తులుగా ముఠాలుగా ఏర్పడి డబుల్ రిజిస్ట్రేషన్లు చేసి సొమ్ము చేసుకుంటున్నారు. అలాంటి వారిపై కఠిన చర్యలు తీసుకుంటుంన్నాం.

కొత్త డివిజన్ పరిధిలో సిబ్బంది కొరత ఉందా?

సిబ్బంది కొరత కొంత ఉంది. కొత్తగా ఏర్పడిన అమీన్‌పూర్ స్టేషన్‌లో కార్యకలాపాలు సిబ్బంది కొరత వల్ల పూర్తి స్థాయిలో ప్రారంభంకాలేదు. మొన్నటి వరకు హత్నూర, జిన్నారం స్టేషన్లకు ఎస్ఐలు లేరు. ప్రస్తుతం పరిస్థితి మెరుగుపడుతోంది. కేవలం శాంతిభద్రతల పరిరక్షణనే కాకుండా సామాజిక కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నాం.

యువత అనుకుంటే ఏదైనా సాధించొచ్చు. నిరుద్యోగులకు అండగా నిలవొచ్చు. విద్యార్థుల్లో జ్ఞానం నింపొచ్చు. ఊరిలో సమస్యలు పరిష్కరించొచ్చు.. గ్రామంలో అందరూ కలిసి ఉండేలా ఐకమత్యాన్ని ఏర్పరచవొచ్చు. ఇవన్నీ చేయగల సత్తా యూత్‌కే ఉంటుంది. ఈ సిద్ధాంతాన్నే నమ్మింది తుర్కపల్లికి చెందిన స్నేహపూర్వక యువజన సంఘం. అదే బాటలో నడుస్తూ ఆదర్శంగా నిలుస్తోంది. గ్రామంలో గ్రంథాలయం నెలకొల్పింది. ఊరి సమస్యలు తెలుసుకుని చేతనైనంత చేయూతనిస్తోంది.



యువజన సంఘం ఆధ్వర్యంలో మొక్కలు నాటుతున్న విద్యార్థులు (ఫైల్)

‘స్నేహపూర్వక’ సాయం

• స్వచ్ఛంద సేవల్లో ఆదర్శం స్నేహ పూర్వక యువజన సంఘం
• దాతల సహకారంతో గ్రంథాలయం ఏర్పాటు

నారాయణఖేడ్ : ఒకరికి ఒకరు అండగా ఉంటే ఎంతటి అసాధ్యాన్ని అయినా సుసాధ్యం చేయవచ్చు. ఇందుకు నిదర్శనమే సంగారెడ్డి జిల్లా నారాయణఖేడ్ మండలం తుర్కపల్లికి చెందిన స్నేహపూర్వక యువజన సంఘం సభ్యులు. తుర్కపల్లి గ్రామంలో అనేక మంది చదువుకున్న యువకులు ఉన్నారు. వారంతా పోటీ పరీక్షలకు ప్రిపేర్ కావడానికి, చదువులో ప్రతిభ చాటడానికి సరైన సౌకర్యాలు లేక ఇబ్బందులుపడుతున్నారు. ఈ విషయాన్ని గమనించిన స్నేహ పూర్వక యువజన సంఘం సభ్యులు గ్రామంలో స్వచ్ఛందంగా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేయాలని సంకల్పించారు. అనుకున్నదే తడువుగా గ్రామస్థుల సహకారంతో లైబ్రరీ ఏర్పాటు కోసం స్థలాన్ని కొనుగోలు చేశారు. అనంతరం ప్రముఖ వ్యక్తుల సహాయ సహకారాలతో మరో రూ. 50 వేలు వెచ్చించి పుస్తకాలను కొనుగోలు చేశారు. దాదాపు ఐదు సంవత్సరాల క్రితం అప్పటి జిల్లా విద్యాధికారి రమేశ్ ద్వారా గ్రంథాలయాన్ని ప్రారంభించారు. గ్రంథాలయంలో వివిధ పోటీ పరీక్షలకు ఉపయోగపడే పుస్తకాలను సమకూర్చారు. అవన్నీ గ్రామంలోని చదువుకున్న యువకులకు ఎంతోగాను ఉపయోగపడుతున్నాయి. అంతేకాకుండా నాలుగు దిన పత్రికలను కూడా గ్రంథాలయంలో ఉంచుతుండడంతో రోజూ గ్రామస్థులు అక్కడికి వెళ్లి పత్రికలు చదువుతున్నారు. అందరికీ అవసరమయ్యే కొన్ని పుస్తకాలను కూడా ఉంచడంతో గ్రామస్థులంతా చదవడాన్ని అలవాటుగా మార్చుకున్నారు. యువజన సంఘం సభ్యులు గ్రామంలో మొక్కలు నాటడం, క్రీడా పోటీలు నిర్వహించడం, వివిధ ఉత్సవాల్లో పాల్గొనడం, తదితర కార్యక్రమాలు చేపడుతూ ఆదర్శంగా నిలుస్తున్నారు. యువతకు భరోసానిస్తున్నారు. గ్రామస్థులందరి చేత అభిమానం చూరగొంటున్నారు.



తుర్కపల్లి గ్రామంలో క్రికెట్ టోర్నీ నిర్వహిస్తున్న స్నేహపూర్వక యువజన సంఘం నాయకులు

అందరి సహకారంతోనే ఏర్పాటు



గ్రామంలోని అందరూ సహకరించడం వల్లే తమ యువజన సంఘం ద్వారా గ్రంథాలయాన్ని ఏర్పాటు చేశాం. గ్రంథాలయం ఏర్పాటుకు మాజీ సర్పంచ్ లక్ష్మయ్యతో పాటు అప్పటి జిల్లా విద్యాధికారి, అప్పటి డిప్యూటీ డీఈవో సంగ్ శెట్టిలు కూడా ప్రోత్సాహం అందించారు.

- ప్రవీణ్‌చారి, వ్యవస్థాపకుడు

చాలా ఆనందంగా ఉంది



గ్రామంలోని యువకులందరం కలసి ఏర్పాటు చేసిన గ్రంథాలయం నిరుద్యోగులకు ఉపయోగపడడం చాలా ఆనందంగా ఉంది. సభ్యులంతా సహాయ సహకారాలు అందించడం వల్ల గ్రంథాలయాన్ని చక్కగా నిర్వహించ గల్గుతున్నామన్నారు.

- జ్ఞానేశ్వర్, యువజన సంఘం సభ్యుడు

ప్రోత్సహిస్తే మరిన్ని చేపడతాం



గ్రామస్థులంతా గ్రంథాలయం ఏర్పాటుకు ప్రోత్సహించారు. అలాగే సామాజిక కార్యక్రమాలకు ప్రోత్సాహం అందిస్తే మరిన్ని కార్యక్రమాలు నిర్వహిస్తాం. ఏ కార్యక్రమం చేపట్టిన అందరూ సహాయ సహకారాలు అందిస్తేనే లక్ష్యాన్ని చేరుకోగల్గుతాం.

- కిషన్, యువజన సంఘం సభ్యుడు

సెర్ప్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి

• అంబాల భిక్షపతి, గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకుడు

ఉద్యోగపర్వం



ఐదు సంవత్సరాల సర్వీసు పూర్తి చేసుకున్న గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలి. సుప్రీం కోర్టు తీర్పు ఆధారంగా సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి. ఉద్యోగులందరికీ హెల్త్ కార్డులు ఇవ్వక పోవడం వల్ల ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ సమస్యను ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలి. అర్హులైన సెర్ప్ ఉద్యోగులందరికీ పదోన్నతి కల్పించి వేతనం చెల్లించాలి. విధి నిర్వహణలో చనిపోయిన వారి కుటుంబ సభ్యుల కోసం కారుణ్య నియామకాలు చేపట్టాలి. స్త్రీనిధి బ్యాంకు నిర్వహణకు సెర్ప్ ఉద్యోగులను తీసుకోవాలి. ఎస్ఆర్‌ఎను హెచ్ఆర్‌ఎగా మార్చి డీఏ చెల్లించాలి. గ్రామ స్థాయిలో పని చేసే వీవోలకు వేతనాలకు బడ్జెట్ కేటాయించాలి. ప్రభుత్వమే ఉద్యోగులందరికీ ప్రీమియం చెల్లించి బీమా సౌకర్యం కల్పించాలి.

- హుస్నాబాద్

లోక కల్యాణానికే ఉమామహేశ్వరాలయం

• మహేశ్వర శర్మ, జ్యోతిర్వాస్తు విద్యా పీఠం సిద్ధాంతి

భక్తి



లోక కల్యాణానికే కైలాస ప్రస్తాన మహామేరు పంచముఖ ఉమా మహేశ్వర స్వామి దేవాలయాన్ని నిర్మిస్తున్నాం. ఈ ఆలయాన్ని సంగారెడ్డి మండలం ఫసవ్‌వాది గ్రామ సమీపంలో వేదపండితుల మంత్రోచ్చనల మధ్య నిర్మిస్తున్నాం. ఆలయ నిర్మాణంలో భక్తులను భాగస్వాములుగా చేసి ఒక్కొక్క భక్తుడు తమకు తోచిన విధంగా విరాళాలు అందజేసి ఆలయ నిర్మాణానికి ప్రత్యేక పూజలో పాల్గొనే విధంగా కార్యక్రమాలు సాగుతున్నాయి. భక్తుల అత్యంత పవిత్ర కార్యమైన ఆలయ నిర్మాణంలో సంకల్పబలంతో భక్తి శ్రద్ధలతో పూజలు చేసిన పిదప ఎలాంటి అవరోధాలు రాకుండా ఆలయ నిర్మాణం పూర్తి చేసుకుంటుంది. భక్తులు తమ పాప విమోచనాన్ని పొందేందుకు ఇది చక్కని అవకాశం. ఉమామహేశ్వర స్వామి ఆశీస్సులతో భక్తుల కుటుంబాల్లో సుఖశాంతులు కలుగుతాయి. ఆలయంలో పూజలు చేసేందుకు వీలు కాని భక్తులు తమ ఇంటి వద్ద ఉదయం ఓ గంట సమయాన్ని కేటాయించి స్వామి వారిని స్మరిస్తూ ఉన్నా పుణ్యఫలం దక్కుతుంది.

- సంగారెడ్డి రూరల్

LOANS

★ అపరిమిత రుణాలు!!! ఆస్తిపై విద్యార్థులకు, రైతులకు, కొత్తవ్యాపారులకు, ప్రైవేట్ మరియు ప్రభుత్వ ఉద్యోగులకు 1 లక్ష నుండి 10 కోట్ల వరకు రుణం ఇవ్వబడును. ఏజెంట్లు అవసరం. గమనిక: CIBIL బ్యాంక్ తిరస్కరించబడిన దరఖాస్తుదారులు దరఖాస్తు చేసుకోవచ్చు. UNLIMITED FINANCIAL LTD. ఫోన్: 8054949494, 8054959595. AJH-277

పాఠకులకు సూచన:

క్లాసిఫైడ్ ప్రకటనలకు స్పందించే ముందు పూర్తిగా విచారించి తగిన నిర్ణయం తీసుకోగలరు. ప్రకటనదారు ప్రకటిస్తున్న లేదా చేసుకుంటున్న క్లెయిమ్‌లతో మా పత్రికకు ఎటువంటి సంబంధం లేదు.

బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు.

పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

\- మేనేజర్

రేషన్ దుకాణాలపై విజిలెన్స్ దాడులు

మెదక్ అర్బన్: జిల్లా కేంద్రమైన మెదక్‌లోని రేషన్ దుకాణాలపై గురువారం రాంచంద్రాపురం విజిలెన్స్ అధికారులు దాడులు నిర్వహించారు. ఒకటవ నంబరు షాపును సీజ్ చేసి, కేసు నమోదు చేసినట్లు విజిలెన్స్ సీఐ బాల్‌రెడ్డి తెలిపారు. మధ్యాహ్నం పట్టణంలో 5, 7, 10, 18 నెంబర్ల షాపులపై అధికారులు దాడులు చేశారు. 18వ నంబరు షాపులో రెండు క్వింటాళ్ల మూడు కిలోల బియ్యం రికార్డుల కంటే ఎక్కువ ఉన్నట్లు గుర్తించారు. ఆ షాపును సీజ్ చేసి రెవెన్యూ సిబ్బందికి అప్పగించినట్లు పేర్కొన్నారు. డీలర్ నర్సమ్మపై నిత్యావసరాల సరుకుల చట్టం ప్రకారం కేసు నమోదు చేయనున్నట్లు వెల్లడించారు. ఈ దాడుల్లో ఏవో విద్యాధర్‌రెడ్డి, విజిలెన్స్ సిబ్బంది విజయ్‌కుమార్, రాములు పాల్గొన్నారు.



బియ్యం బస్తాలను లెక్కిస్తున్న అధికారులు

పాము కాటుతో పాడిగేదె మృతి

మెదక్ రూరల్: పాము కాటుకు గురైన గేదె మృతి చెందిన సంఘటన మండలంలోని మక్త భూపత్‌పూర్‌లో గురువారం చోటు చేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి. గొల్ల రాములుకు చెందిన గేదె మేత కోసం వెళ్లగా మంగళవారం పాము కాటు వేసింది. అస్వస్థతకు గురైన గేదెకు స్థానిక గోపాలమిత్ర ఆధ్వర్యంలో చికిత్స చేశారు. అయినా ఫలితం లేకపోవడంతో అది మృతి చెందింది. దాని విలువ సుమారు రూ. 60 వరకు ఉంటుందని, సరైన వైద్యం అందక పోవడం వల్లే గేదె మృతి చెందినట్లు బాధితుడు ఆవేదన వ్యక్తం చేశాడు.

వర్షానికి నాని కూలిన ఇల్లు

రూ. 80 వేల ఆస్తి నష్టం

అల్లాదుర్గం: రెండు రోజుల క్రితం కురిసిన వర్షానికి పూర్తిగా నానిన ఓ ఇల్లు బుధవారం రాత్రి కూలిపోయింది. ఈ ఘటన అల్లాదుర్గం మండలం చిల్వర్ గ్రామంలో చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో రూ. 80 వేల వరకు నష్టం వాటిల్లినట్లు బాధితుడు గొల్ల రమేష్ తహసీల్దార్‌కు ఫిర్యాదు చేశాడు. అయితే ఇల్లు కూలిన సమయంలో ఎవ్వారూ లేకపోవడంతో ప్రమాదం తప్పింది. తమను ఆదుకోవాలని బాధితుడు గొల్ల రమేష్ అధికారులను కోరారు.



కూలిన ఇల్లు

ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘము-వెల్దుర్తి

రి.నం.527, గ్రామము మరియు మండలము వెల్దుర్తి, జిల్లా మెదక్. ఫోన్ నం.08452-228110

బంగారు ఆభరణములు వేలము ప్రకటన

దిగువ తెలిపిన బంగారు నగలు మా సంఘం నందు తాకట్టు పెట్టి రుణం తీసుకొని గడువు దాటినప్పటికీ చెల్లించనందు వలన ఈ చివరి నోటీసు ఇవ్వడం జరిగింది. బకాయి పడిన రుణమొత్తమును వడ్డీతో సహా ఈ ప్రకటన వెలువడిన 7 రోజులలో చెల్లించగలరు, లేని పక్షంలో తాకట్టు పెట్టిన బంగారు నగలు బహిరంగ వేలం మొత్తానికి సరిపడా సొమ్ము వేలంలో రానిచో మీపై తదుపరి చట్టపరమైన చర్యలు తీసుకొగలము. వేలం తేది:18-08-2017 మరియు 19-08-2017లలో ఉ|| 10 గంటలకు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, వెల్దుర్తి నందు వేలము వేయబడును.

క్ర. సం.	పేరు	తండ్రి పేరు	గ్రామము	లోన్ నం.	స్థూల బరువు
1.	తాటి మల్లమ్మ	రాములు	వెల్దుర్తి	594	15.190
2.	కోమరిశెట్టి సురేష్	రాంచంద్రయ్య	వెల్దుర్తి	993	41.320
3.	కె.నర్సింలు	పాపయ్య	కొప్పులపల్లి	1178	43.600
4.	యం.గోపాల్	వెంకయ్య	హస్తాల్‌పూర్	1203	30.850
5.	కొండి మాణిక్యం	శివరాములు	కొప్పులపల్లి	1222	5.060
6.	తాటి నర్సయ్య	రాములు	వెల్దుర్తి	1260	46.630
7.	పులబోయిన దశరథ	నారాయణ	బస్వాపూర్	1483	50.000
8.	చాకలి శికమ్మ	యాదగిరి	ఆరెగూడెం	1677	10.000
9.	తమ్మల గణేశ్	పోచయ్య	వెల్దుర్తి	1683	7.900
10.	పెద్దగొల్ల నర్సింలు	మల్లయ్య	కుకునూర్	1705	4.760
11.	గండి శెకులు	వీరమల్లయ్య	సెరిల్లా	1736	12.800
12.	కటికె గఫార్	మౌలాన	మంగళపర్తి	1746	21.000
13.	జక్కుల కిష్టయ్య	రామయ్య	కుకునూర్	1774	2.800
14.	బోయిని చంద్రశేకర్	లక్ష్మీనారాయణ	అందుగులపల్లి	1812	41.700
15.	బోయిని శ్రీహరి	లక్ష్మీనారాయణ	అందుగులపల్లి	1813	19.900
16.	గొదల కిష్టా రెడ్డి	జయరామ్ రెడ్డి	దరిపల్లి	1820	33.300
17.	నూగురు మురళి	రత్నయ్య	కుకునూర్	1834	17.500
18.	జి.బిక్షపతి	లింగయ్య	కొప్పులపల్లి	1838	3.200
19.	జి.శివరామ్ గౌడ్	కిష్టా గౌడ్	యశ్వంతరావుపేట్	1863	19.100
20.	లంబాడి రవి	భిక్యా	చెర్లపల్లి	1914	20.000
21.	ఇ.భుమమ్మ	మైసయ్య	ఆరెగూడెం	1933	8.900
22.	పూజల మాణిక్యం	వీరేశలింగం	వెల్దుర్తి	1952	4.190
23.	గ్యాగరి భూదయ్య	పోచయ్య	కుకునూర్	1954	10.000
24.	జి.నాగరాజు	రాములు	వెల్దుర్తి	1957	5.000
25.	యం.డి.ముస్తఫా	బందీ అలీ	కుకునూర్	1968	5.300
26.	కందనూరి పుష్ప	రాజా గౌడ్	ఎదులపల్లి	1971	24.400
27.	జగ్గ లింగం	పోచయ్య	సెరిల్లా	1977	19.560
28.	పిట్ల రాజు	సత్తయ్య	యం.జలాల్‌పూర్	1985	30.500
29.	సిద్దుల యాదగిరి	వీరయ్య	మాణెపల్లి	1994	8.000
30.	పిట్ల బాబు	మానయ్య	నెల్లూర్	2002	37.200
31.	పిట్ల ప్రవీన్	సత్తయ్య	నెల్లూర్	2014	35.770
32.	సిద్దుల అమృత	యాదగిరి	మాణెపల్లి	2022	4.940
33.	జాల మురళి	జగమ్	యం.జలాల్‌పూర్	2023	5.000
34.	జమాల్‌పూర్ లక్ష్మన్	రాజారామ్	కుకునూర్	2043	4.900
35.	మట్టెల మైసయ్య	మల్లయ్య	బొమారం	2068	39.200
36.	మట్టెల మైసయ్య	మల్లయ్య	బొమారం	2079	52.500
37.	శివ్వ పొచయ్య	నర్సయ్య	చెర్లపల్లి	2143	26.200
38.	పావని శ్రీశైలం	రాములు	దామరంచ	2193	4.960

వేలము షరతులు: 1. వేలంలో బంగారు నగలు ఎలా ఉన్నది అలా అనే షరతుపై నిర్వహించబడును. 2. వేలంలో పాల్గొనుటకు ఆసక్తి గల అభ్యర్థులు రూ.10,000/- (అక్షరాల పది వేలు) ధరావత్తు సొమ్మును సంఘం నందు చెల్లించవలెను, వేలము పూర్తయిన పిదప ధరావత్తు చెల్లించబడును. 3. వేలందారులు వేలం వేయబడు బంగారు నగల నాణ్యత, బరువు తనిఖీ చేసుకొనవచ్చును. ఒకసారి వేలము పూర్తి అయిన తరువాత నాణ్యత, బరువులకు సంబంధించి ఏ విధమైన ఫిర్యాదులనూ సంఘం అనుమతించదు. 4. వేలములో అత్యధిక మొత్తమునకు పాడిన వేలందారు వెంటనే మొత్తం సొమ్ము (ధరావత్తు మినహాయించి) చెల్లించి వారి యొక్క స్వంత బాధ్యతపై బంగారు నగలు స్వీకరించగలరు. వేలం ముగిసిన తరువాత వేలందారులు ఏ రకమైన అభ్యర్థనలనూ సంఘం అనుమతించదు. 5. ఏ విధమైన ముందస్తు సమాచారం లేకుండా వేలమును పూర్తిగా కాని, పాక్షికంగా కాని రద్దు చేయుటకు సంఘమునకు పూర్తి అధికారం కలదు. 6. ఏవిధమైన కారణములు తెలియజేయకుండా వేలందారును వేలం పాటలో పాల్గొనుటకు అనుమతించుటకు లేదా తిరస్కరించుటకు సంఘమునకు పూర్తి అధికారము కలదు. 7. వేలం అత్యధిక మొత్తమునకు పాడిన వేలందారు మొత్తం సొమ్మును చెల్లించని పక్షంలో వేలం వాయిదా గాని/రద్దు గాని చేయవలసి వచ్చినచో సంఘమునకు సంభవించబోవు నష్టాన్ని సదరు వేలందారు నుంచి వసూలు చేయు అధికారం సంఘమునకు కలదు.

తేది:10-08-2017 సం/- ముఖ్య కార్యనిర్వహణాధికారి
వెల్దుర్తి ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, వెల్దుర్తి

बैंक ऑफ़ इंडिया BOI బ్యాంక్ ఆఫ్ ఇండియా

రికవరీ శాఖ,
10-1-1199/2, పి.టి.ఐ. బిల్డింగ్, 2వ అంతస్తు, ఎ.సి.గార్డ్స్, హైదరాబాద్ - 500 004.
టెలి: 040-23328143, 040-23322861, ఇ-మెయిల్ : Asset Recovery.Telangana@bankofindia.co.in

సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8&9 క్రింద రుణగ్రహీతకు అమ్మకం ప్రకటన

పై చట్టంలోని సెక్షన్ 13(2) క్రింద జారీ చేయబడిన ప్రకటనకు అనుగుణంగా, బ్యాంక్ అధీకృత అధికారిచే **బ్యాంక్ ఆఫ్ ఇండియా** తరఫున దిగువ తెలిపిన ఆస్తులు స్వాధీనం చేసుకోనబడినవి. ఆన్‌లైన్ ఇ-వేలం ద్వారా సదరు చట్టంలోని రూలు 8 & 9 క్రింద **"ఎక్కడ ఎలా ఉన్నది అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది ప్రాతిపదిక"**పై దిగువ ఇందులో వివరించిన ఆస్తులు విక్రయించుటకు బ్యాంకు అధీకృత అధికారి నిర్ణయించినారు.

రుణగ్రహీతలు/హామీదారుల పేరు & చిరునామా మరియు మొత్తం బకాయి	ఆస్తి వివరణ
1.M/s. శ్రీ మార్కెటింగ్ అసోసియేట్స్, 1-4-879/63, ప్లాట్ నం.100, SBI స్టాఫ్ కాలనీ, వెంచర్-1, గాంధీనగర్, హైదరాబాద్ - 500080. **2. శ్రీమతి కాట శ్రీరామ జయంతి,** 8-41/2, NCL ఎన్‌క్లేవ్ కాలనీ, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500067. **3. శ్రీ కాట సత్యలింగ ప్రసాద్,** 8-41/2, NCL ఎన్‌క్లేవ్ కాలనీ, పేట్ బషీరాబాద్, జీడిమెట్ల, కుత్బుల్లాపూర్ మండలం, రంగారెడ్డి జిల్లా, హైదరాబాద్-500067. **బకాయి మొత్తం రూ. 2,13,53,892.23/- + వ్యయాలు ఖర్చులు మొ॥. వానితో నెలవారీ విధానంలో 14.00% వంతున సాలీనా వడ్డీ + అపరాధ వడ్డీగా 2.00%.** సంప్రదించు నం.లు **040-23323923, 23323924,** క్రెడిట్ శాఖ: **040-23300449,** శాఖ: ఖైరతాబాద్	**షెడ్యూలు A: M/s శ్రీ మార్కెటింగ్ అసోసియేట్స్,** ప్రాతినిధ్యం వహించు దాని యజమాని శ్రీమతి కాట శ్రీ రామ జయంతి పేరున గల తూప్రాన్ రిజిస్ట్రేషన్ సబ్ జిల్లా, మెదక్ జిల్లా, తూప్రాన్ రెవెన్యూ మండలం, కల్లకల్ గ్రామం & GP, సర్వే నం. 148 వద్ద గల 2473.46 చ.గజాల (323.76 మీటర్ల విస్తీర్ణంతో 1 షెడ్, 9.0 మీటర్ల విస్తీర్ణంతో వాచ్‌మెన్ రూమ్ మరియు 94.00 Rmt విస్తీర్ణంతో ప్రహరీ గోడతో కలిపి) విస్తీర్ణం, ప్లాట్ నం. 9-బి. **సరిహద్దులు: ఉత్తరం:** ప్లాట్ నం. 2, **దక్షిణం:** ప్లాట్ నం. 9-ఎ, **తూర్పు:** ప్రస్తుతమున్న 12 మీ॥ల రోడ్డు, **పడమర:** ప్లాట్ నం. 10. **రిజర్వు ధర: రూ.51,93,000/-** **బయానా: రూ.6,00,000/-**

విక్రయ తేదీ మరియు సమయం : 12.09.2017న ఉ.11.00 గం. నుండి మ.1.30 గం. వరకు (విక్రయం పూర్తయ్యేంత వరకు బహుళ విస్తరణలతో)

ఆస్తి తనిఖీ తేదీ/సమయం: 01.09.2017న ఉ.11.00గం. నుండి మ.2.00గం.మధ్య

నియమ & నిబంధనలు :

1. వెబ్‌సైట్ **https://boi.auctiontiger.net** ద్వారా ఆన్‌లైన్ ఇ-వేలం/బిడ్డింగ్‌గా అమ్మకం వేలం జరుపబడును. **2.** ఆసక్తిగల బిడ్డర్లు చెల్లుబాటులోగల ఇ-మెయిల్ చిరునామా కలిగి ఉండవలెను. ఇ-వేలంలో పాల్గొనుటకు సంబంధించి ఏదేని వివరాల కొరకు **M/s. ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెక్నాలజీస్ లిమిటెడ్, B-704/705, వాల్ స్ట్రీట్ II, ఓరియంట్ క్లబ్ ఎదురుగా, గుజరాత్ కాలేజ్ సమీపాన, ఎలిస్ బ్రిడ్జ్, అహ్మదాబాద్-380006**ని సంప్రదించవచ్చును. (సంప్రదించు నం. **079-40230825/826/827/816 నుండి 824, మొబైల్ నం. 8341410158, ఇ-మెయిల్ ID : telangana@auctiontiger.net, support@auctiontiger.net**) **3.** బిడ్డర్లు ఇ-వేలం అమ్మకం ప్రొసీడింగ్స్‌లో పాల్గొనుటకు, వారి బిడ్లను దాఖలు చేయుటకు ముందు వేలం అమ్మకం సవివరమైన నియమ నిబంధనల కొరకు వెబ్‌సైట్ https://www.auctiontiger.netను దర్శించవలసిందిగా సూచించబడుచున్నారు. **4.** బిడ్ల సంబంధిత వివరాలతో నిర్దిష్ట నమూనాలో ఆన్‌లైన్ / ఆఫ్‌లైన్ విధానం ద్వారా **అమ్మకం తేదీనా** లేదా ఆలోగా దాఖలు చేయాలి. **5.** బిడ్ల దాఖలకు ముందు **ఖాతా నం. 863090200000033, బ్యాంక్ ఆఫ్ ఇండియా, అసెట్ రికవరీ శాఖ, హైదరాబాద్, IFSC కోడ్ : BKID0008630** జమకు నగదు/చెక్/ RTGS / NEFT ఫండ్ బదిలీ ద్వారా బయానా (EMD) చెల్లించాలి. **6.** బయానా UTR నంబరు సూచిస్తూ ఎన్‌క్లోజర్లతోపాటు తగువిధంగా నింపిన బిడ్ ఫారం కాపీని పైన తెలిపిన చిరునామా/ ఇ-మెయిల్‌కి వేలం తేదీకి ముందు పంపవలెను. ఆస్తి రిజర్వు ధర కంటే ఎక్కువ ధరకు విక్రయించబడును. అయితే, **రూ.10,000/-** కనీస మొత్తంతో రిజర్వు ధర కంటే ఎక్కువగా బిడ్ ధరను కోట్ చేయవలెను మరియు వేలంలో ఒక బిడ్డరు కంటే ఎక్కువమంది పాల్గొన్నచో ఆన్‌లైన్ బిడ్డింగ్‌లో **రూ.15,000/-** గుణాంకాలలో వారి తదుపరి ఆఫర్లను బిడ్డరు పెంచుకొనవచ్చును. **7.** కృతార్థులైన బిడ్డర్లు అమ్మకం యొక్క అదే రోజున లేదా తరువాతి పనిదినమున బయానాతో కలిపి అమ్మకం ధరలో 25% చెల్లించాలి అమ్మకం నిర్ధారణ / అంగీకారం వారికి తెలియజేయబడిన **15 రోజులలోగా** అమ్మకం ధరలో మిగిలిన మొత్తాన్ని చెల్లించాలి. పైన తెలిపిన విధంగా SARFAESI చట్టంలోని చట్టం 9 (4) ప్రకారం అధీకృత అధికారిచే తదుపరి సమయం మంజూరు చేయవచ్చును మిగిలిన మొత్తం లేదా మొత్తంలో **25%** చెల్లించుటలో విఫలమైన సందర్భంలో, ఇప్పటికే చెల్లించిన మొత్తాలు జప్తు చేయబడును మరియు ఆస్తి తిరిగి విక్రయించబడును మరియు విఫలమైన కొనుగోలుదారు ఆస్తికిగల అన్ని క్లెయిమ్‌లు కోల్పోతారు. **8.** బ్యాంకు నిర్ధారణకు లోబడి విక్రయం ఉంటుంది. రుణగ్రహీత/హామీదారు అమ్మకం తేదీకి లేదా రిజిస్ట్రేషన్ రూపంలో ఆస్తి బదిలీకి ముందు పూర్తి మొత్తం బ్యాంకుకు చెల్లించినచో ఎలాంటి అమ్మకం జరుపబడదు/ప్రభావితం చూపబడదు/ప్రభావితమైన అమ్మకం రద్దు చేయబడును మరియు అమ్మకం నిర్వహించిన తరువాత అమ్మకం రద్దయిన సందర్భంలో బిడ్డరు బ్యాంక్‌పైగల ప్రయోజనంతోపాటు ఎటువంటి స్వభావంగల ఏదైనా క్లెయిమ్ కలిగి ఉండదు. కృతార్థులు కాని బిడ్డర్లకు **ఇ-వేలం** ప్రొసీడింగ్స్ ముగిసిన తర్వాత బయానా వాపసు ఇవ్వబడును. **9.** ఆస్తి **"ఎక్కడ ఎలా ఉన్నది అలా"** మరియు **"అక్కడ ఏమున్నదో అది నిబంధన"**పై విక్రయించబడును.కాగోరు బిడ్డర్లు బిడ్ల దాఖలు చేయుటకు ముందు బ్యాంక్ చార్జీలే కాకుండా ఏదేని అథారిటీ యొక్క ఆస్తిపై ఏవేని క్లెయిమ్/కోర్టు కేసు/దావా, చార్జీలకు సంబంధించి తమ సొంత విచారణలు చేసుకోవాలి మరియు ఆస్తి పరిమాణం, నాణ్యత,విస్తీర్ణం,టైటిల్ గురించి తాము సంతృప్తి చెందాలి, బిడ్ దాఖలు చేసిన తరువాత ఏదేని ఇతర విషయంపై లేదా ఆస్తిపై చార్జీలు/తాకట్టు రుణ భారాలు, అమ్మకానికి తీసుకు రాబడిన ఆస్తి మొ॥ వాటికి సంబంధించి ఎటువంటి క్లెయిమ్‌లు అనుమతించబడవు. **10.** ఎటువంటి కారణం తెలుపకుండా అమ్మకం నిలిపివేయు, వాయిదా వేయు/ రద్దు చేయు లేదా ఏదేని బిడ్‌ని అంగీకరించు లేదా తిరస్కరించు మరియు ఎటువంటి ముందస్తు ప్రకటన లేకుండా అమ్మకం నియమ నిబంధనలలో దేనినైనా మార్పు చేయుటకు కూడా పూర్తి హక్కు మరియు విచక్షణ క్రింది సంతకందారు కలిగియున్నారు. **11.** ఆస్తులకు సంబంధించి అమ్మకం సర్టిఫికెట్ జారీ సమయమున లేదా తరువాత ప్రస్తుతం ఉన్న మరియు భవిష్యత్ పన్నులు, రేట్లు మరియు ఔట్ గోయింగ్స్, ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని చట్టబద్ధ బకాయిలు, రిజిస్ట్రేషన్ చార్జీలు,అమ్మకం సర్టిఫికెట్/ల వంటి వాటితో సహా స్టాంప్ డ్యూటీ, చార్జీలు కొనుగోలుదారు భరించాలి. గెలుపొందిన బిడ్డరు పేరు మీద మాత్రమే అమ్మకం సర్టిఫికెట్ జారీ చేయబడుతుంది. **12.** కాగోరు కొనుగోలుదార్లు అతని/ఆమె ఖర్చులతో ముందస్తు అపాయింట్‌మెంట్‌తో పైన తెలిపిన తేదీ మరియు సమయంలో ఆస్తి తనిఖీ చేసుకొనవచ్చును. ఆస్తి తనిఖీ మరియు ఆస్తి యొక్క తదుపరి వివరాల కొరకు పైన ఇచ్చిన ఫోన్ నంబర్లను సంప్రదించగలరు. **13.** కాగోరు బిడ్డర్లు బ్యాంకులోగల టైటిల్ డీడ్స్ కాపీలను అమలుపరచవల్సిందిగా మరియు జాగ్రత్త కోసం ఇటీవలి తాకట్టు రుణభారాల ధృవీకరణ పత్రం మరియు ఇతర రెవెన్యూ/మున్సిపల్ రికార్డులను పరిశీలించవల్సిందిగా మరియు ఆస్తిపై ఏదేని తాకట్టు రుణభారాలు మరియు టైటిల్‌పై సంతృప్తి చెందవల్సిందిగా సూచించబడుచున్నారు. **14.** బిడ్డర్లకు ఇచ్చిన యూజర్ ID నుండి వేయబడిన అన్ని బిడ్లు అతను/ఆమె ద్వారా మాత్రమే వేయబడినట్లు భావించబడును. **15.** బిడ్డరు అమ్మకం నియమనిబంధనలను చదివి మరియు అర్థం చేసుకొని, వాటికి కట్టుబడి ఉన్నట్లు భావించవలెను. **16.** పైన తెలిపిన నిబంధనలు మరియు కాలానుగుణంగా సవరించబడిన విధంగా SARFAESI చట్టం, రూల్సు 2002లో నిర్దేశించిన నియమాలకు లోబడి మరియు ఏదేని కోర్టు/ట్రిబ్యునల్ సమక్షంలో అపరిష్కృతంగా ఉన్న కేసులు/దావాపై ఆధారపడి కూడా అమ్మకం ఉంటుంది. **17.** బిడ్డర్లు వారు ఎంచుకున్న ప్రదేశాల నుండి బిడ్డింగ్ కొరకు **ఇ-వేలంలో** పాల్గొనవచ్చును / ఇంటర్నెట్ కనెక్టివిటీ గురించి బిడ్డరు తనంతతాను రూఢిపరుచుకొనవలెను. ఇంటర్నెట్ కనెక్టివిటీ, నెట్‌వర్క్ సమస్యలు, సిస్టం క్రాష్ డౌన్, విద్యుత్ అంతరాయాలు మొ॥ వానికి బ్యాంక్ / సర్వీస్ ప్రొవైడర్ ఎలాంటి బాధ్యత వహించరు.

రుణగ్రహీత మరియు హామీదారులకు అమ్మకం ప్రకటన

డియర్ సర్/మేడమ్,

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అసెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్,2002 మరియు దానిలో రూపొందించిన నియమాల క్రింద అన్ని అమ్మకం అధికారాలు వినియోగిస్తూ ఈ అమ్మకం ప్రకటనను జారీ చేయుటకు పూర్తి అధికారాలను బ్యాంక్ ఆఫ్ ఇండియా అధీకృత అధికారి అయిన దిగువ సంతకందారు కలిగియున్నారు. పైన తెలిపిన బ్యాంక్‌చే మంజూరు చేయబడిన అడ్వాన్స్‌లకు సంబంధించి నెలవారీ వాయిదాలు , వ్యయాలు మరియు చార్జీలు వగైరాతో బకాయి మొత్తాలు మరియు వడ్డీ చెల్లించుటలో మీరు విఫలమైనారు. అందువలన, 60 రోజులలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటకు సెక్షన్ 13(2) క్రింద మీకు బ్యాంక్ డిమాండ్ ప్రకటన జారీ చేసింది. 60 రోజులు దాటిన తరువాత కూడా మొత్తాన్ని చెల్లించుటలో మీరు విఫలమైనారు.అందువలన, అధీకృత అధికారి సెక్షన్ 13(4) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగిస్తూ,పైన తెలిపిన షెడ్యూలులో మరింత స్పష్టంగా వివరించిన సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు మరియు వార్తా ప్రకటన ప్రచురణ తేదీకి ముందు మొత్తం చెల్లించాలని మీకు అమ్మకం ప్రకటనలు జారీ చేశారు.అమ్మకానికి నిర్ణయించిన తేదీలోగా పైన తెలిపిన మొత్తాన్ని చెల్లించుటకు మీకు ఇందుమూలంగా ఈ ప్రకటన ఇవ్వబడింది, లేనిచో సదరు ఆస్తి విక్రయించబడును మరియు మిగులు బకాయి ఏదైనా ఉంటే వడ్డీ మరియు ఖర్చులతో మీ నుండి రాబట్టుకొనబడును. డిమాండ్ ప్రకటనకు, స్వాధీనం చేసుకొనుటకు, మదింపు మరియు అమ్మక ఆస్తులు వగైరాలకు సంబంధించిన అన్ని ఖర్చులు అమ్మకం ప్రొసీడ్స్ నుండి మొదట తగ్గించబడతాయి అని గమనించగలరు. బయానా డిపాజిట్‌తో కలుపుకొని అందులోని నియమ నిబంధనలతో నిర్వహించబడే వేలంలో పాల్గొనుటకు తగిన కొనుగోలుదారులను తీసుకోనుటకు మీకు స్వేచ్ఛ కలదు. అవి దిగువ సంతకందారుచే వసూలు చేయబడవచ్చును మరియు అమ్మకం ప్రొసీడ్స్‌లో మిగిలినది పైన తెలిపిన విధంగా మీ బకాయి నిమిత్తం తగిన విధంగా వసూలు చేయబడతాయి. తదనంతరం రాబట్టుకొనవలసిన మొత్తం మిగిలిన బకాయి మొత్తం చెల్లించు సమయంలో పరిశీలనలోకి తీసుకొనబడుతుంది

ప్రదేశం : హైదరాబాద్, తేది : 11.08.2017 సం/- అధీకృత అధికారి, బ్యాంక్ ఆఫ్ ఇండియా

హరితహారం లక్ష్యం ఈ నెలాఖరుకు పూర్తిచేయాలి

- వర్షాలు కురుస్తున్నందున మొక్కలు నాటడంపై దృష్టి పెట్టాలి : తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు


హరితహారం సమీక్షలో మాట్లాడుతున్న ఆర్డీవో మధు

తూప్రాన్: హరితహారంలో గ్రామాలకు నిర్దేశించిన లక్ష్యాలను ఈనెలాఖరులోగా పూర్తి చేయాలని తూప్రాన్ ఆర్డీవో ఓజే మధు అన్నారు. ప్రతి గ్రామంలో 40వేల మొక్కల లక్ష్యం పూర్తి చేసేందుకు ప్రణాళికలు తయారు చేసుకోవాలని ఆయన సూచించారు. గురువారం మెదక్ జిల్లా తూప్రాన్‌లో తూప్రాన్, మనోహరాబాద్ మండలాల హరితహారం లక్ష్యాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. తూప్రాన్ ఎంపీడీవో చెన్నమనేని శ్రీనివాస్‌రావు అధ్యక్షతన జరిగిన సమావేశానికి ఆర్డీవో మధు ముఖ్యఅతిదిగా హాజరయ్యారు. వర్షాలు కురుస్తున్నందున సాధ్యమైనంత త్వరగా మొక్కలు నాటే కార్యక్రమం చేపట్టాలని సూచించారు. శుక్రవారం నుంచి రోజుకో గ్రామంలో మొక్కలు నాటాలన్నారు. హరితహారంలో కిష్టాపూర్, అల్లాపూర్ వెనుకబడిపోయాయని, ఘనపూర్‌లో 20వేల మొక్కలను నాటి ముందంజలో ఉన్నట్లు తెలిపారు. గ్రామాల వారీగా సమీక్షా నిర్వహించిన అధికారులు లక్ష్యం పూర్తి చేయడానికి కృషి చేయాలన్నారు. గ్రామాల్లో చేపట్టే ఎవెన్యూ ప్లాంటేషన్‌లో ప్రజలను పెద్దఎత్తున భాగస్వామ్యం చేసి, ఉత్సాహం నింపాలని సూచించారు. శుక్రవారం ఘనపూర్, బ్రాహ్మణపల్లిలో ఎవెన్యూ ప్లాంటేషన్ చేపట్టడానికి నిశ్చయించారు. వైకుంఠధామం, బస్‌షెల్టర్ల నిర్మాణంపై కూడా ఆర్డీవో మధు సమీక్షించారు. వాటి నిర్మాణాల్లో భూ సమస్యలుంటే త్వరితగతిన పూర్తిచేస్తామని ఆర్డీవో పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో శ్రీనివాస్‌రావు, తహసీల్దార్లు గంగాధర్ రావు (తూప్రాన్), నజీబ్‌అహ్మద్ (మనోహరాబాద్), ఈవోపీఆర్డీ రాఘవ రావు, హరితహారం ఇన్‌చార్జి అధికారులు పాల్గొన్నారు.

సెర్ఫ్ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలి

- ఈనెల 16 నుంచి సమ్మె చేస్తున్నాం
- సెర్ఫ్ మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షురాలు నీల


ఏపీఎంకు సమ్మె నోటీసు ఇస్తున్న ఉద్యోగులు, నీల

తూప్రాన్: గ్రామీణ పేదరిక నిర్మూలన సంస్థ (సెర్ఫ్)లో పనిచేస్తున్న మండల స్థాయి ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని సెర్ఫ్ మండల స్థాయి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా అధ్యక్షురాలు కె.నీల డిమాండ్ చేశారు. ఈనెల 16 నుంచి మండల స్థాయిలో పనిచేస్తున్న అకౌంటెంట్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్లు సమ్మె చేస్తున్నట్లు ఆమె తెలిపారు. గురువారం తూప్రాన్ ఐకేపీ ఏపీఎంకు మండల స్థాయి ఉద్యోగులతో కలిసి ఆమె సమ్మె నోటీసును అందజేశారు. 12 ఏళ్లుగా పనిచేస్తున్న తాము చాలీచాలని వేతనాలలో సమయ పాలన లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. ప్రజాప్రతినిధులు, అధికారులకు విన్నవించినప్పటికీ మా సమస్యలు పరిష్కరించబడంలేదన్నారు. 2013లో హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని సర్క్యులర్ జారీ చేసినా అమలు కావడంలేదన్నారు. మూడేళ్లనుంచి మా సమస్యలు పరిష్కారం కాలేదని, విధిలేక తాము సార్వత్రిక నిరవధిక సమ్మెకు దిగుతున్నట్లు తెలిపారు. సెర్ఫ్ హెచ్‌ఆర్ పాలసీ అమలు చేయాలని, కనీసవేతనం రూ. 18,500 ఇవ్వాలని, ఆరోగ్య భద్రత, ఆరోగ్య బీమా కల్పించాలని కోరారు. మహిళా ఉద్యోగులకు సెలవులతో కూడిన ప్రసూతి సెలువులు మంజూరు చేయాలని, క్యాడర్ ఫిక్స్, జాబ్ చార్ట్ ఏర్పాటు చేసి పనివత్తిడి తగ్గించాలని, స్త్రీనిధినందు ఇన్‌సెంటీవ్‌లను ఇప్పించాలని ఆమె కోరారు.

నులిపురుగులను నివారిద్దాం

- పిల్లలకు ఆరోగ్యకర జీవితాన్ని అందిద్దాం
- నివారణ మాత్రలతో చిన్నారుల్లో శారీరక, మానసిక ఎదుగుదల
- కలెక్టర్ భారతిహోళికేరి


కస్తూర్బా బాలికల పాఠశాలలో మాట్లాడుతున్న కలెక్టర్ భారతిహోళికేరి

మెదక్ అర్బన్: ఆరోగ్యవంతమైన జీవితాన్ని పిల్లలకు అందించడం తల్లిదండ్రుల బాధ్యతని కలెక్టర్ భారతిహోళికేరి అన్నారు. గురువారం జిల్లా కేంద్రంలోని కస్తూర్బా బాలికల పాఠశాలలో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఆమె మాట్లాడుతూ.. నులిపురుగులను నివారించేందుకు మాత్రలను అందించాలన్నారు. దీంతో చిన్నారుల్లో మానసిక, శారీరక ఎదుగదల మెరుగుపడుతుందని తెలిపారు. ఇంటి పరిసర ప్రాంతాలు అపరిశుభ్రంగా ఉన్నప్పుడు వ్యాధులు సంక్రమిస్తాయ న్నారు. ప్రతిఒక్కరూ ఇంటి పరిసర ప్రాంతాలను పరిశుభ్రంగా ఉంచు కోవాలని పిలుపునిచ్చారు. ప్రతి విద్యార్థి తమ ఇంటివద్ద మరుగుదొడ్డిని నిర్మించేందుకు తల్లిదండ్రులను ఒప్పించి వాటి నిర్మాణానికి కృషి చేయాలని తెలిపారు. మరుగుదొడ్డి నిర్మించుకునేందుకు ప్రభుత్వం రూ.12 వేలు చెల్లిస్తుందని, పిల్లలు చెబితే తల్లిదండ్రులు తప్పనిసరిగా వింటారన్నారు. నులిపురుగులను, వాటి ద్వారా వచ్చే రోగాలను నివారించేందుకు ప్రభుత్వం రెండుసార్లు మాత్రలు పంపిణీ చేస్తుందన్నారు. మాత్రలు వేసు కోవడమే కాకుండా ముందస్తు జాగ్రతలు తీసుకోవాలని సూచించారు. కాలుష్య రహిత సమాజ నిర్మాణం కోసం ప్రతి ఒక్కరూ మొక్కలను నాటాలన్నారు. అనంతరం ఈనెల 17 నుంచి విద్యార్థులకు అందించే రూబెల్లా వ్యాక్సినేషన్ క్యాంపెన్‌కు సంబంధించిన వాల్ పోస్టర్‌ను, కరపత్రాలను విడుదల చేశారు. కార్యక్రమంలో డీఎం అండ్‌హెచ్‌వో డాక్టర్ వెంకటేశ్వర్‌రావు, డీటీడబ్ల్యూవో జ్యోతిపద్మ, డీసీహెచ్ చంద్రశేఖర్, డీఈవో సరోజినీదేవి, డాక్టర్ నవీన్ తదితరులు పాల్గొన్నారు.

పెద్ద వైద్యం ఇక సిద్ధం

- సిద్దిపేట జిల్లా ఆస్పత్రికి డయాలసిస్ పరికరాలు • ఆగస్టు 15న ప్రారంభించే అవకాశం
- మంత్రి హరీశ్‌రావు కృషితో ఏర్పాటు • కిడ్నీ బాధితులకు ఉపశమనం
- సిబ్బందిని నియమించనున్న డిమేడ్ హెల్త్‌కేర్ సంస్థ

సిద్దిపేట కల్చరల్ : దీర్ఘకాలిక కిడ్నీ వ్యాధితో బాధపడుతూ డయాలసిస్ చేయించుకోడానికి ఇతర ప్రాంతాలకు వెళ్లే వారి కష్టాలు త్వరలోనే తీరను న్నాయి. మంత్రి హరీశ్ చొరవతో సిద్దిపేట జిల్లా ప్రభుత్వాసుపత్రిలో డయాలసిస్ సెంటర్ ఏర్పాటుకు సర్వం సన్నద్ధమైంది. ఇందుకు అనుగుణంగా పనులు శరవేగంగా సాగుతున్నాయి. డియెడ్ హెల్త్‌కేర్, జర్మనీకి చెందిన నీసా కంపెనీ సమన్వయంతో రాష్ట్ర వ్యాప్తంగా 279 బెడ్‌లతో 39 డయాలసిస్ సెంటర్ల ఏర్పాటుకు ప్రభుత్వం ఆమోదించింది. అందులో భాగంగా సిద్దిపేటలో మొదటగా డయాలసిస్ కేం ద్రాన్ని ప్రారంభించేందుకు వైద్యా ధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. సిద్దిపేటకు ఇప్పటికే మెడికల్ కళాశాల మంజూరు, వెల్‌నెస్ సెంటర్ ఏర్పాటు, త్వరలోనే 500 పడకల ఆస్పత్రిగా మారనుండటంతో ఇక నుంచి రోగులకు అందుబాటులోకి రానున్నది.

ఆస్పత్రికి చేరిన డయాలసిస్ పరికరాలు

కిడ్నీ వ్యాధిగ్రస్థులకు డయాలసిస్ అందించేందుకు గాను జర్మనీ నుంచి అత్యాధునిక 5 డయాలసిస్ పరికరాలు గురువారం జిల్లా ఆస్పత్రికి చేరాయి. జర్మన్ సాంకేతిక పరిజ్ఞానంతో సింగిల్ మూసెజ్ ఫిల్టర్ డయాలసిస్ మిషన్లు ఇందులో ఉన్నాయి. దీని ద్వారా కార్పొరేట్ కన్నా మెరుగైన వైద్యం అందనుంది. జిల్లా ఆస్పత్రిలోని డయాలసిస్ కేంద్రంలో ఫర్నీచర్, విద్యుత్ తదితర సౌకర్యాల పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ఈ నెల 15న ఈ కేంద్రాన్ని ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు.


డయాలసిస్ కేంద్రంలో సిద్ధమవుతున్న ఫర్నిచర్

'సీసీ రోడ్ల నిర్మాణానికి రూ.1.60 కోట్లు మంజూరు

చేర్యాల : భువనగిరి ఎంపీ బూర నర్సయ్య చొరవతో చేర్యాల, కొముర వెల్లి, మద్దూరు మండలాల్లోని పలు గ్రామాల్లో సీసీరోడ్ల నిర్మాణానికి రూ.1.60 కోట్ల నిధులు మంజూరైనట్లు ఎంపీ పీఏ రాజు తెలిపారు. ఎంపీ ల్యాడ్స్ నిధుల్లోనుంచి 20శాతం బదలాయించి మంత్రి హరీశ్, జూపల్లి సహకారంతో ఆయా మండలాల్లోని 32 గ్రామాలకు ఉపాధిహామీ నిధులు కేటాయింపజేశారన్నారు. చేర్యాల మండలం వీరన్నపేట, చుంచనకోట, ముస్త్యాల, చేర్యాల, గుర్జకుంట, వేచరేణి, నాగపురి, కడవేరుగు, దానంపల్లి, ఆకునూరు, దొమ్మాట, పోతిరెడ్డిపల్లి, రాంపూర్, తాడూరు, కొమురవెల్లి మండలంలోని కొముర వెల్లి, అయినాపూర్, మద్దూరు మండలంలోని నర్సాయపల్లి, గాగిల్లాపూర్, కొండాపూర్, గట్టుమల్లన్న, కమలాయ పల్లి, బెక్కల్, లింగాపూర్, సలాక్‌పూర్, రేబర్తి, మర్మాముల గ్రామాలకు రూ.5 లక్షల నిధులు మంజూరీ చేసినట్లు పేర్కొన్నారు.

'పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యలు పరిష్కారం'

హుస్నాబాద్‌రూరల్ : ఉపాధ్యాయుల సమస్యలు పీఆర్టీయూతోనే పరిష్కారమౌతున్నాయని ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ఇంద్రసేనారెడ్డి పేర్కొన్నారు. గురువారం హుస్నాబాద్‌లోని వీఎల్‌రెడ్డిగార్డెన్‌లో మండల శాఖ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్‌రూల్స్ సాధించడానికి ఏళ్ల తరబడి పోరాటం చేశామన్నారు. సకలజనుల సమ్మెలో పాల్గొన్న ఉపాధ్యాయులకు స్పెషల్‌లీవ్, మహిళా ఉపాధ్యాయులకు 90 రోజుల శిశుసంరక్షణ సెలవుల మంజూరుకు పోరాడి సాధించిన ఘనత పీఆర్టీయూకే దక్కిందన్నారు. మండలశాఖ అధ్యక్షుడు మల్కిరెడ్డి మోహన్‌రెడ్డి అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ప్రధానకార్యదర్శి టి.నాగేశ్వర్, మండల నాయకులు రత్నాకర్, రజాక్, మల్లారెడ్డి, తదితరులున్నారు.

బీజేపీని బలోపేతం చేయాలి

- బీజేపీ రాష్ట్ర కార్యదర్శి పాపారావు

నంగునూరు : కేంద్ర ప్రభుత్వ పథకాలపై అవగాహన కల్పిస్తూ గ్రామస్థాయి నుంచి బీజేపీని బలోపేతం చేసేందుకు ప్రతికార్యకర్త కృషి చేయాలని బీజేపీ రాష్ట్రకార్యదర్శి, సిద్దిపేట జిల్లా ఇన్‌చార్జి పాపారావు కోరారు. గురువారం నంగునూరు మండలం బద్దిపడగలో ఏర్పాటు చేసిన బీజేపీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు అందేలా చూడలన్నారు. ఎన్నికల ముందు టీఆర్‌ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను విస్మరించిదన్నారు. దళితులకు మూడు ఎకరాలు, ఇంటికో ఉద్యోగం, డబుల్ బెడ్‌రూంల పథకం అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ఘోరంగా విఫలమైందన్నారు. ప్రభుత్వ వైఫల్యాలను ఎండగట్టలన్నారు. బీజేపీ మండలాధ్యక్షుడు పెరాల తిరుపతిరావు అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో జిల్లా కార్యదర్శి బాలేశ్, విద్యాసాగర్, శశిధర్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.


సమావేశంలో మాట్లాడుతున్న పాపారావు

అభివృద్ధిలో తెలంగాణ నంబర్‌వన్

ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ



మాట్లాడుతున్న ఉపముఖ్యమంత్రి మహమూద్‌అలీ, పక్కన ఎమ్మెల్సీ మైనంపల్లి

చేగుంట: భారతదేశంలో జరుగుతున్న అభివృద్ధిలో తెలంగాణ రాష్ట్రమే నంబర్‌వన్ స్థానంలో ఉందని తెలంగాణ ఉప ముఖ్య మంత్రి మహమూద్ అలి అన్నారు. నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ గ్రామంలో జరిగిన ముఖ్యమంత్రి కేసీఆర్ బహిరంగ సభ అనంతరం హైదరాబాద్‌కు తిరిగి వెళ్తూ చేగుంట పోలీస్‌స్టేషన్ పరిధిలోని రామాంతపూర్ గ్రామంలో ఆగి విలేకరులతో మాట్లాడారు. అభివృద్ధి విషయంలో ఏ రాష్ట్రంలో లేనంతగా 21 శాతం అభివృద్ధి రేటుతో ముందున్నామని వెల్లడించారు. రాష్ట్రం ఏర్పడితే అల్లర్లు జరుగుతాయనే అప్పటి ముఖ్యమంత్రులు రాజశేఖర్‌రెడ్డి, రోశయ్య, కిరణ్‌కుమార్‌రెడ్డి చెప్పినదానికి విరుద్ధంగా సెక్యులర్ స్టేట్‌గా, ఎలాంటి అల్లర్లులేని రాష్ట్రంగా తెలంగాణ ఉందని పేర్కొన్నారు. కరెంటు కోసం రోడ్డెక్కిన రైతులపై ఆనాటి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గుర్రాలతో తొక్కించారని, కానీ ఈనాడు రైతులు అడగక ముందే 24 గంటల కరెంటు అంది స్తున్న ఘనత ముఖ్యమంత్రి కేసీఆర్‌దేనని అన్నారు. కేసీఆర్‌లాంటి డైన మిక్ తెలంగాణ ముఖ్యమంత్రిగా ఉండడం ఇక్కడి ప్రజల అదృష్టమని పేర్కొన్నారు. ఏ రాష్ట్రమూ అమలు చేయని సంక్షేమ పథకాలను తెలంగాణ ప్రభుత్వం అందిస్తుందని దేశంలో ఎక్కడా లేనివిధంగా ఎకరాకు రూ.8 వేల చొప్పున రైతులకు అందజేస్తున్న ప్రభుత్వం తెలంగాణా యేనన్నారు. శ్రీరాంసాగర్ ప్రాజెక్టుకు పునరుజ్జీవం ద్వారా లక్షల ఎకరాలకు సాగునీరంది తెలంగాణ పలు జిల్లాలు సస్యశ్యామలం కానున్నాయని పేర్కొన్నారు. రెవెన్యూశాఖ పరంగా ఎన్నో సంవత్సరాలుగా మార్పు లకు చేర్పులకు నోచుకోని రికార్డులను ప్రక్షాళన చేయనున్నట్లు తెలిపారు. డిసెంబర్ 31 నాటికల్లా రెవెన్యూ రికార్డుల ప్రక్షాళన గ్రామస్థాయి నుంచి చేయనున్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని 10,200 గ్రామాల్లో రెవెన్యూ రికార్డులను సరిచేయనున్నామని, గ్రామస్థాయిలో ఉండే రికార్డు రాష్ట్ర రాజధానిలో ఉండే రికార్డుతో సరిపోయే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ వినూత్న కార్యక్రమం చేపట్టాడని, దీని ద్వారా భవిష్యత్తులో ఎలాంటి భూ సమస్యలు రావని పేర్కొన్నారు. చేగుంటకు తొలిసారి వచ్చిన ఉప ముఖ్యమంత్రి మహమూద్‌అలి, ఎమ్మెల్సీ మైనంపల్లి హన్మంతరావును మైనంపల్లి సేవా సమితి జిల్లా కార్యదర్శి ఉప్కె శ్రీనివాస్, ఆర్యవైశ్యసంఘం అధ్యక్షుడు తొడుపునూరి నగేష్, శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో జీహెచ్‌ఎంసీ కార్పొరేటర్లు, స్థానిక నాయకులు, అభిమానులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజలను మభ్యపెడుతున్న ప్రభుత్వం

- ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలి
- పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేయాలి
- తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి



విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న వంటేరు ప్రతాప్‌రెడ్డి

గజ్వేల్‌అర్బన్: ప్రాజెక్టుల రీడిజైనింగ్ పేరుతో ప్రభుత్వం ప్రజలను మభ్యపెట్టే ప్రయత్నం చేస్తుందని తెలుగు రైతు రాష్ట్ర అధ్యక్షుడు వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. గజ్వేల్‌లోని ఆర్‌అండ్‌బీ అతిథిగృహంలో గురువారం విలేకరుల సమావేశంలో మాట్లాడారు. టీఆర్‌ఎస్ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రథమ ప్రాధాన్యతగా పూర్తిచేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తిచేసి, ప్రాజెక్టుల కింద రైతులకు నీరందించాలన్నారు. గతంలో కాంగ్రెస్ హయాంలో కర్ణాటక ప్రభుత్వం బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచుతుంటే టీడీపీ పోరాడిందని గుర్తుచేశారు. బాబ్లీ ప్రాజెక్టు ఎత్తు పెంచితే తెలంగాణకు నీరురావని పోరాడిన చరిత్ర తెలుగుదేశం పార్టీకి ఉందన్నారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టును పూర్తి చేయాలన్నారు. ఎన్నికలు సమీపిస్తున్నందున ప్రజలను మభ్యపెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని, అందులో భాగంగానే కాళేశ్వరం ప్రాజెక్టుకు టెండర్లు పిలిచి తమకు ఓట్లు వేస్తేనే ఈ ప్రాజెక్టులు పూర్తవుతాయని చెప్పేందుకు యత్నిస్తున్నారన్నారు. రూ. 6 లక్షల కోట్లు ఖర్చు చేస్తే ఎక్కడా ఏ అభివృద్ధి జరిగినట్లు కనిపించడంలేదన్నారు. ఆయన వెంట కౌన్సిలర్ ఆర్కే శ్రీనివాస్, నాయకులు, తదితరులు ఉన్నారు.

భూమి పుత్రులకు న్యాయం జరిగేనా?

- హైటెన్షన్ టవర్ల ఏర్పాటులో రైతులకు అరకొరగా పరిహారం
- కాంట్రాక్టర్ల దగాపై 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందించిన కలెక్టర్
- కోల్పోతున్న భూమికి ధర నిర్ణయం చేసిన అధికారులు
- చాలా చోట్ల పూర్తయిన పనులు
- న్యాయస్థానాన్ని ఆశ్రయించే యోచనలో అన్నదాతలు

ఆంధ్రజ్యోతి, మెదక్: భారీ విద్యుత్ టవర్ల ఏర్పాటుతో సాగు భూమి కోల్పోతున్న రైతులకు అరకొరగా పరిహారం ఇచ్చి కాంట్రాక్టర్లు మోసానికి పాల్పడిన వైనంపై 'ఆంధ్రజ్యోతి' ప్రచురించిన కథనానికి కలెక్టర్ భారతిహోళికేరి స్పందించారు. నష్టపోతున్న భూములకు పరిహారం ఖరారు చేస్తూ జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. దాదాపుగా పనులు ఇప్పటికే పూర్తయినందున సదరు కాంట్రాక్టర్లు దిగి వచ్చి న్యాయమైన పరిహారం ఇస్తారా? లేదా అన్నది ప్రశ్నార్థకంగా మారింది. కాకుంటే హైకోర్టును ఆశ్రయించేందుకు అన్నదాతలు సన్నద్ధమవుతున్నారు.

రైతులను మోసం చేసిన కాంట్రాక్టర్లు

చత్తీస్‌గఢ్ నుంచి రాష్ట్రానికి విద్యుత్ సరఫరా కోసం నిజామాబాద్, మెదక్ జిల్లాల నుంచి సంగారెడ్డి జిల్లా ఎద్దుమైలారం వరకు 400 కేవీ విద్యుత్‌లైన్ ఏర్పాటు చేస్తున్నారు. ఇందుకోసం భారీ విద్యుత్ టవర్ల నిర్మాణం చేపడుతున్నారు. కేంద్రం ఇచ్చిన మార్గదర్శకాలను తుంగలో తొక్కుతూ కాంట్రాక్టర్లు పనులు చేపట్టారు. కోల్పోతున్న భూముల పరిహారంపై రైతులకు సరైన అవగాహన లేదు. దీన్ని ఆసరాగా చేసుకున్న కాంట్రాక్టర్లు ఇష్టారీతిన పనులు చేశారు. ముందస్తుగా రైతుల సమ్మతి లేకుండానే టవర్ల నిర్మాణానికి పనులు ప్రారంభించారు. మెదక్, కొల్చారం, కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండలాల మీదుగా విద్యుత్ లైన్లు వేస్తున్నారు.

కోర్టుకెళ్లే యోచనలో రైతులు

నష్టపోతున్న భూముల విషయంలో జిల్లా అధికారుల నుంచి ఉత్తర్వులు ఆలస్యంగా వచ్చాయి. ఇప్పటికే టవర్ల పనులు పూర్తయ్యాయి. పరిహారం విషయంలో తీవ్ర అన్యాయం జరిగింది. దీనిపై కొన్ని రోజులుగా రైతులు ఆందోళనలు చేస్తున్నారు. ఈనెల 2న మెదక్ కలెక్టరేట్ ఎదుట ధర్నా చేసి జేసీకి వినతిపత్రం అందజేశారు. ప్రస్తుతం పరిహారం ఖరారు చేస్తూ ఉత్తర్వులు జారీఅయినా పనులు పూర్తయినందున కాంట్రాక్టర్లు పట్టించుకోరు. అందుకు హైకోర్టు కెళ్తేనే న్యాయం జరుగుతుందన్న భావన రైతుల్లో వ్యక్తమవుతోంది. సంగారెడ్డి, మెదక్ జిల్లాల రైతులు సంబంధించిన ఆధారాలను సిద్ధం చేసుకుంటున్నారు. విద్యుత్‌లైన్ల పనుల ప్రారంభ దశలోనే అధికారులు స్పందించి ఉంటే ఈ పరిస్థితి ఉండేది కాదనే భావన రైతాంగంలో వ్యక్తమవుతోంది.

రైతులు పనులు అడ్డుకున్నా.. ఇచ్చినంత తీసుకోండని బెదిరించి నిర్మాణాలు చేశారు. ఒక్కో చోట ఒక్కో విధంగా పరిహారం అందించారు. తమకు జరిగిన అన్యాయంపై స్థానిక రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసినా వారు పట్టనట్లు వ్యవహరించారు. ఇదే తీరున సంగారెడ్డి జిల్లాలోనూ కాంట్రాక్టర్ పనులు చేపట్టగా రైతులు పెద్దఎత్తున ఆందోళనకు దిగారు. దీంతో పరిహారం ఖరారు చేస్తూ అక్కడి జిల్లా అధికారులు ఉత్తర్వులు జారీ చేశారు. ఆ ఆదేశాలను కూడా కాంట్రాక్టర్లు పట్టించుకోలేదు. రైతుల ఉద్యమం తీవ్రమవడంతో కొన్ని చోట్ల మెరుగైన పరిహారం ఇచ్చారు. జిల్లా రైతులకు జరిగిన అన్యాయంపై పలువురు ప్రజాప్రతినిధులు మంత్రి హరీశ్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. తక్షణమే పరిహారం ఖరారు చేసి ఉత్తర్వులివ్వాలని మంత్రి ఆదేశించినా అధికారులు నిర్లక్ష్యం చేశారు.

రైతులకు జరుగుతున్న అన్యాయంపై ఈనెల 2న 'అక్కడ అలా.. ఇక్కడే ఎందుకిలా' శీర్షికతో 'ఆంధ్రజ్యోతి'లో కథనం ప్రచురితమైంది. దీంతో కలెక్టర్ స్పందించారు. సంగారెడ్డి తరహాలో ఉత్తర్వులిచ్చారు. టవర్ల ఏర్పాటు కారణంగా భూములు కోల్పోతున్న వాటిని రెండు కేటగిరీలుగా విభజించారు. 'ఏ' కేటగిరిలో రహదారులకు అరకిలోమీటర్ వరకున్న భూములకు, ఇంటి సమీపంలో ఉన్న వాటికి ఒక్కో టవర్‌కు (350 చదరపు గజాలు) రూ.3.5 లక్షలు, మారుమూల ప్రాంతాల్లో రూ.2.45 లక్షలు, 'బి' కేటగిరీలో 350 చదరపు గజాల కంటే ఎక్కువ విస్తీర్ణంలో వేసే టవర్లకు రోడ్లకు దగ్గరగా ఉన్న వాటికి రూ.4.5, మిగిలిన వాటికి రూ.3.15 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలన్నారు.

ఇచ్చింది.. రూ.25 వేలు.. రూ.లక్ష లోపే

నిబంధనల మేరకు తక్కువలో తక్కువగా రూ.2.5 లక్షలు ఇవ్వాల్సి ఉండగా ఎక్కడా కాంట్రాక్టర్లు ఆ మేరకు చెల్లించలేదు. దాదాపు అన్ని చోట్ల రూ.25 వేల నుంచి రూ.లక్ష లోపు మాత్రమే ఇచ్చారు. కొన్ని గ్రామాల్లో దళారులతో రాయబేరాలు నడిపి ఎంతో కొంత ముట్టజెపుతూ పనులు పూర్తిచేశారు. ఇదీ గాక టవర్ల నిర్మాణం కోసం గుంతలు తవ్విన మట్టిని సంబంధిత రైతు పొలంలోనే వదిలేశారు. తిరిగి ఆ గుంతలను పూడ్చుకోవడం కోసం రైతులు అదనంగా ఖర్చు చేయాల్సి వచ్చింది. చిలప్‌చెడ్ మండలంలోని పలు గ్రామాల్లో పంటలను ధ్వంసం చేసి మరీ టవర్లను నిర్మించారు. నష్టపోయిన పంటలకు పైసా పరిహారం ఇవ్వలేదు. ఒక టవర్ నుంచి మరో టవర్ వరకు ఏర్పాటు చేసిన తీగల కింద కూడా ఎలాంటి వ్యవసాయ పనులు చేసుకునే వీలు లేదు. వీటికి కూడా పరిహారం ఇవ్వాల్సి ఉన్నా మొండిచేయి చూపారు. భారీ టవర్లు అయినందున తాము పొలాల్లో పనులు చేస్తుండగా పెద్దగా శబ్దం వస్తోందని రైతులు ఆందోళన చెందుతున్నారు.

న్యాయం జరిగేదాకా పోరాటం

-అందోలు కృష్ణ, సర్పంచ్‌ల ఫోరం రాష్ట్ర అధ్యక్షుడు



పరిహారం ఖరారు ఆలస్యమైంది. న్యాయం చేయాలని అధికారులను కొన్నాళ్లుగా కోరుతున్నా వారు పట్టించుకోలేదు. ఇప్పటికే పనులు పూర్తయినందున హైకోర్టును ఆశ్రయించాలని నిర్ణయించాం. నిబంధనల మేరకు రైతులకు పరిహారం అందే వరకు పోరాటం ఆగదు.

బతికుండగానే మరణ ధ్రువీకరణ!

- రెండెకరాల భూమి కోసం రెవెన్యూ సిబ్బంది మాయాజాలం
- మృతి చెందినట్లుగా పత్రాల తయారీ
- పౌతీ కోసం దరఖాస్తు
- సూత్రదారులు వీఆర్వో, వీఆర్‌ఏ, పంచాయతీ కార్యదర్శులు
- గుట్టకిందిపల్లిలో వెలుగులోకి వచ్చిన బడా మోసం



బాధితుడు సిద్ధయ్య

మెదక్ రూరల్: రెండెకరాల భూమి కోసం బతికున్న వ్యక్తిని చనిపోయి నట్లు మరణ ధ్రువీకరణ పత్రం సృష్టించారు. తప్పుడు వివరాలు నమోదు చేసి ఏకంగా గ్రామ పంచాయతీల నుంచి పత్రం తీసుకోవడంతో పాటు బతికున్న వ్యక్తి రెండెకరాల భూమిని పౌతీ కోసం దరఖాస్తు చేసుకున్న వైనం బట్టబయలైంది.. ఇందులో వీఆర్వో, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్‌ఏలే సూత్రదారులు. అసలు పాత్రదారి అదే గ్రామానికి చెందిన వ్యక్తి కావడం గమనార్హం. మెదక్ మండలం వెంకటాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని గుట్టకిందిపల్లికి చెందిన పోలెబోయిన సిద్ధయ్యకు 361 సర్వే నంబర్‌లో రెండెకరాల పట్టా భూమి ఉంది. ఆ భూమి సాగులో ఉండ డంతో అదే గ్రామానికి చెందిన అతడి బావమరిది పర్సగోపాల్ కన్ను పడింది. దీంతో గ్రామ వీఆర్‌ఏ రవి సహకారంతో సిద్ధయ్య భూమిపై కన్నే శాడు. వ్యక్తి చనిపోయి నట్లుగా ధ్రువీకరణ పత్రం తీసుకొస్తే ఆ భూమిని సులభంగా పౌతీ చేసుకోవచ్చన్న దురాలోచనతో పక్కా పథకం ప్రకారం రెవెన్యూ అధికారులను కలిశారు. 2010 ఏప్రిల్ 13న గుండెపోటుతో సిద్ధయ్య మృతి చెందినట్లు పంచాయతీ కార్యాలయంలో దరఖాస్తు చేసుకొని 2012లో గ్రామ పంచాయతీ నుంచి పత్రం పొందారు. ఈ పత్రాన్ని జతచేసి పౌతీకోసం దరఖాస్తు చేసుకున్నారు. బతికున్న వ్యక్తికి చెందిన భూమి చనిపోయినట్లుగా పౌతీ చేస్తున్న విషయం తెలుసుకున్న పట్టాదారుడు పోలెబోయిన సిద్ధయ్య గ్రామ వీఏవో రవిని గట్టిగా అడగడంతో అసలు కథ వెలుగులోకి వచ్చింది. ఈ వ్యవహారమంతా పర్సగోపాల్, వీఆర్వోలు కలిసి నడిపినట్లు చెప్పాడు. దీంతో వీఆర్వో వద్ద పౌతీ కోసం ఉన్న దరఖాస్తుల నుంచి అందులో జత చేసిన మరణ ధ్రువీకరణ పత్రం జిరాక్స్ పత్రాలను స్వాధీనం చేసుకున్నారు. బతికుండగానే ఎలా పత్రం ఇస్తారంటూ వీఆర్వో, గ్రామ పంచాయతీ కార్యదర్శులపై బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. దీంతో మెదక్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో వీఆర్వో నాగరాజు, వీఆర్‌ఏ రవి, పర్సగోపాల్‌పై ఫిర్యాదు చేశారు.

మరణ ధ్రువీకరణ పత్రం ఫోర్జరా?

పట్టాభూమి పౌతీ చేసుకునేందు కోసం దరఖాస్తులో పొందుపర్చిన మరణ ధ్రువీకరణ పత్రం ఎక్కడి నుంచి వచ్చిందనే స్పష్టత లేదు. గ్రామ పంచాయతీ నుంచి ఇచ్చారా? లేక వీఆర్‌ఏ, వీఆర్వోలు తప్పుడు ధృవీకరణ పత్రంతో ఫోర్జరీ సంతకాలు చేశారన్నది తేలాల్సి ఉంది. అందులో 2010లో గుండెపోటుతో చనిపోతే 2014లో ధృవీకరణ ఇచ్చినట్లు ఉంది. వీఆర్వో వద్ద ఉన్న దరఖాస్తుల నుంచి జిరాక్సు కాపీని మాత్రమే బాధితులు చూపిస్తున్నారు. దీనికి సంబందించిన ఒరిజినల్ సర్టిఫికెట్ ఎవరి వద్ద ఉందో విచారణలో తేలాల్సి ఉంది. సిద్ధయ్య పేరు మీద ఉన్న రెండెకరాలు పట్టామార్పిడి జరిగితే వీఆర్వో, వీఆర్‌ఏలకు రూ. 40 వేలు ఇవ్వడానికి పర్సగోపాల్ ఒప్పందం కుదుర్చుకున్నట్లు బాధితుడు తెలిపాడు.

వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి

- సిద్ధయ్య, బాధితుడు

బతికుండగానే చనిపోయినట్లు ధృవీకరణ పత్రాలు సృష్టించిన వీఆర్వో, వీఆర్‌ఏ, పర్సగోపాల్‌పై కఠిన చర్యలు తీసుకోవాలి. తాను బతికే ఉన్న విషయం గ్రామ వీఆర్వోకు తెలిసినా కనీస సమాచారం ఇవ్వకుండా పత్రాలు తనవద్దే ఉంచుకున్నాడు. ఇందులో వారి ముగ్గురి ప్రమేయం ఉంది. వీరిపై కలెక్టర్‌కి కూడా ఫిర్యాదు చేశాను.

సినిమాలు

నర్సాపూర్
సాయి — జయ జానకీనాయక
శ్రీనివాస — నేనేరాజు నేనే మంత్రి

రామాయంపేట
సంతోష్ — నక్షత్రం
సాయిరామ్ — ఫిదా

పెద్దశంకరంపేట
లక్ష్మి — జయ జానకీనాయక

మెదక్
సినీమ్యాక్స్ — ఫిదా
గంగినేని — నేనేరాజు నేనే మంత్రి
సాగర్ — లై


పోలీసు కవాతును నిర్వహిస్తున్న దృశ్యం

పెద్దశంకరంపేటలో పోలీసుల కవాతు

పెద్దశంకరంపేట : మండల కేంద్రమైన పెద్దశంకరంపేటలో ఎస్ఐ విజయరావు, ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంతోష్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం పేట పురవీధులగుండా భారీగా ఆర్ఏఎఫ్ పోలీసులు, పేట పోలీసు సిబ్బందితో కవాతు నిర్వహించారు. శాంతి భద్రతలకు ఎవరైనా ఆటంకం కలిగిస్తే కఠినచర్యలు తప్పవన్నారు. పండుగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ ఇన్‌స్పెక్టర్లు సురేందర్‌పాటిల్, మురళీధర్‌దాస్, ఉదయ్‌వీర్‌సింగ్, పేట ఏఎస్ఐ గంగయ్య, పోలీసు సిబ్బంది విఠల్‌గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

మహంకాళి దేవస్థాన మండలి ఏర్పాటుకు ప్రభుత్వ ఉత్తర్వులు

రామాయంపేట: పట్టణంలోని మహంకాళి దేవస్థాన ధర్మకర్తల మండలి ఏర్పాటుకు ప్రభుత్వం ఉత్తర్వులు జారీచేసింది. ఈ మేరకు గురువారం రాష్ట్ర దేవాదాయశాఖ దరఖాస్తులను ఆహ్వానించింది. ఉత్తర్వులు వచ్చిన నేపథ్యంలో 28వ తేదీలోపల అర్హత కలిగిన సభ్యులు దరఖాస్తులు చేసుకోవాలని ఆలయ ఫౌండర్‌ట్రస్ట్ చైర్మన్ పాండురంగాచారి ప్రకటించారు.

కన్యకాపరమేశ్వరి విగ్రహ ఊరేగింపు


విగ్రహాన్ని ఊరేగిస్తున్న వైశ్యసంఘ సభ్యులు

రామాయంపేట: పట్టణంలో నూతనంగా నిర్మితమైన కన్యకాపరమేశ్వరి ఆలయ ఉత్సవాలు గురువారం అట్టహాసంగా ప్రారంభమయ్యాయి. మూడురోజులపాటు వేడుకలు జరగనున్నాయి. దీనిలో భాగంగా ఈ మధ్యాహ్నం కన్యకాపరమేశ్వరి విగ్రహాన్ని అలంకరించిన వాహనంలో ఉంచి ఊరేగింపు నిర్వహించారు. స్థానిక వైశ్యసంఘం ఆధ్వర్యంలో ఈ వేడుకలు చేపట్టగా శుక్రవారం డిప్యూటీ స్పీకర్ పద్మాదేవేందర్‌రెడ్డి ఆలయాన్ని దర్శించనున్నారు.

నులి పురుగుల నివారణ మందుల పంపిణీ

పెద్దశంకరంపేట : నులిపురుగుల దినోత్సవం పురస్కరించుకుని పేట సబ్ ఆరోగ్య కేంద్రాలలో గురువారం విద్యార్థులకు నులి పురుగుల నివారణ మందులను పంపిణీ చేయడంతో పాటు వారికి వేశారు. పెద్దశంకరంపేటలోని బుడాలగల్లి ఆరోగ్యకేంద్రంలో ఎంపీహెచ్ఏ సాయిలు, ఏఎన్ఎంలు కమలలు పలువురు విద్యార్థులకు మందులను వేశారు.

'గణేష్ ఉత్సవాలు ప్రశాంతంగా నిర్వహించుకోవాలి'

రేగోడు : గణేష్ ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలని ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ కమాండర్ సంతోష్‌కుమార్ రేగోడు ఎఎస్ఐ నారాయణ అన్నారు. గురువారం రేగోడులో ఆర్ఏఎఫ్, సీఆర్‌పీఎఫ్ ఫోర్స్ పోలీసులు కవాతును నిర్వహించారు. ప్రజలకు మేమున్నామని అన్నారు.

ప్రమాదభరితంగా విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్



అంగన్‌వాడీ కేంద్రం వద్ద ప్రమాదభరితంగా ఉన్న విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్

అల్లాదుర్గం: అధికారుల నిర్లక్ష్యం చిన్నారి విద్యార్థులకు శాపంగా మారుతోంది. అసలే అభం శుభం తెలియని చిన్నారులు, అక్కడే పిచ్చిమొక్కల చాటున విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్. ఏక్షణాన ఎలాంటి ప్రమాదం సంభవిస్తుందోనన్న చిన్నారుల తల్లిదండ్రుల ఆందోళన ఇది. అల్లాదుర్గం మండలంలోని రాంపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని సీతానగర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంవద్ద ఏర్పాటు చేసిన విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్‌తో ప్రమాదం పొంచి ఉన్నా అధికారుల పట్టింపు చర్యలే కరువయ్యారని స్థానికులు ఆరోపిస్తున్నారు.ఈ ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూతా పిచ్చిమొక్కలు చేరి ట్రాన్స్‌ఫార్మర్‌ను సైతం కప్పేయడంతో అటుగా వెళ్లే విద్యార్థులే కాకుండా మూగజీవాలు సైతం ప్రమాదం బారినపడే అవకాశం ఉందని స్థానికులు ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు. జిల్లా అధికారులు ఇకనైనా స్పందించి ప్రమాదభరితంగా ఉన్న ఈ ట్రాన్స్‌ఫార్మర్‌ను ఇక్కడి నుంచి తొలగించాలని, లేకుంటే ట్రాన్స్‌ఫార్మర్ చుట్టూ కంచెను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి'


డిప్యూటీ తహసీల్దార్‌కు వినతి పత్రం సమర్పిస్తున్న ఉపాధ్యాయులు

టేక్మాల్: 2014 నుంచి నియమించబడిన ఉపాధ్యాయులు, ఉద్యోగులకు కాంట్రిబ్యూటరీ పెన్షన్ పథకం రద్దు చేసి పాత పెన్షన్ వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాటసమితి నాయకులు గురువారం డిప్యూటీ తహసీల్దార్ ప్రదీప్‌కు వినతిపత్రం సమర్పించారు. జిల్లా పరిషత్ పాఠశాల నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వీరలాల్, సంగమేశ్వర్, సిద్దేశ్వర్, రజిత, సుబాష్, దుర్గమ్మ, రాంరెడ్డి, మండలంలోని తదితర పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సీపీఎస్ రద్దుకై తహసీల్దార్‌కు వినతి

రామాయంపేట: సీపీఎస్ విధానాన్ని రద్దు పర్చాలని కోరుతూ టీపీటీఎఫ్ మండలశాఖ ఆధ్వర్యంలో గురువారం తహసీల్దార్ జంగేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ మేరకు జె.రాంచంద్రం, వెంకటస్వామిలతో పాటు ఉపాధ్యాయులు తరలివెళ్లి మెమోరాండం సమర్పించారు. ప్రభుత్వం పాతపెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు.

ఈత మొక్కలు నాటిన ఎక్సైజ్ శాఖ

నిజాంపేట: నిజాంపేట మండలంలోని తిప్పన్నగుల్ల గ్రామంలో గీత పారిశ్రామిక సంఘంలో రామాయంపేట ఎక్సైజ శాఖ నుంచి 2 వేల ఈత మొక్కలను సీఐ రాధాకిషన్ ఆధ్వర్యంలో నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న మొక్కల పెంపకానికి ప్రజలందరూ సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ యాదగిరి, సిబ్బంది పవన్, గ్రామ సర్పంచ్ తదితరులు పాల్గొన్నారు.

బయోమెట్రిక్ ద్వారా రేషన్ పంపిణీ


సమావేశంలో మాట్లాడుతున్న తహసీల్దార్

రేగోడు : రేషన్ సరుకులను బయోమెట్రిక్ ద్వారా సరఫరా చేయిస్తున్నామని ఈనెల నుంచే అమలుచేస్తామని తహసీల్దార్ ఆర్సీ సింగ్ తెలిపారు. గురువారం మండల సర్వసభ్య సమావేశం ఎంపీపీ మమత అధ్యక్షతన జరిగింది. జడ్పీటీసీ రాంరెడ్డి, ఎంపీటీసీలు అనిత, జమునిబాయ్, విఠల్, సర్పంచులు మున్నూరికిషన్, రవీందర్, యాదగిరి, సంగమేశ్వర్, వ్యవసాయాధికారి నవీన్, ఎంఈవో అశోక్ రావు, క్రిష్ణ తదితరులు ఉన్నారు.

జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవ ర్యాలీ


ముప్పారంలో ర్యాలీ నిర్వహిస్తున్న చిన్నారులు

అల్లాదుర్గం : జాతీయ నులిపురుగుల నిర్మూలన దినోత్సవం సందర్భంగా గురువారం అల్లాదుర్గం మండలంలోని పలు గ్రామాలలో ర్యాలీ నిర్వహించి 4వేల80 మంది చిన్నారులకు మాత్రలను వేసినట్లు స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రం, ఆయుష్ వైద్యాధికారి డాక్టర్ చంద్రశేఖర్, పీహెచ్ఎన్ మేరి సంపూర్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల విద్యార్థులు, ఉపాధ్యాయులు వైద్య సిబ్బంది యాదయ్య, కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో ఆత్మస్థయిర్యాన్ని కలిగించడానికే కవాతు


వీరజవాన్లకు వందనం సమర్పిస్తున్న పోలీసులు, విద్యార్థులు, మమతాబ్రహ్మం

అల్లాదుర్గం : శాంతి భద్రతలను పరిరక్షిస్తూ, ప్రజల్లో ఆత్మస్థయిర్యాన్ని నింపాలన్న సదుద్దేశంతో ఈ కవాతును నిర్వహిస్తున్నట్లు పెద్దశంకరంపేట ఎస్ఐ విజయ్‌రావు , అల్లాదుర్గం ఏఎస్ఐ వెంకటేశం అన్నారు. గురువారం పలు ప్రధాన వీధులలో ఆర్ఏఎఫ్ పోలీసులు కవాతు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్‌స్టేషన్‌లో ఏర్పాటుచేసిన కార్యక్రమం లో జడ్పీటీసీ సభ్యురాలు కంచరి మమత బ్రహ్మం ముఖ్యఅతిథిగా హాజరుకాగా స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పాల్గొని వీర జవానులకు గౌరవ సూచకంగా వందన సమర్పణ చేశారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది, రమాస్వామి, గంగాధర్, భూమయ్య, కృష్ణ, నాగరాజు, టీఆర్ఎస్ పార్టీ మండల మాజీ అధ్యక్షుడు బ్రహ్మం, నాయకులు సంగరి నర్సింలు, నాగిశెట్టి, ముసాకరిముల్లా తదితరులు పాల్గొన్నారు.

ఆర్ఏఎఫ్ సిబ్బందికి సన్మానం


ఆర్పీఎఫ్ సిబ్బందికి సన్మానం చేస్తున్న దృశ్యం

టేక్మాల్: మండలకేంద్రమైన టేక్మాల్‌లో కవాతు నిర్వహించడానికి వచ్చిన రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బందికి జిల్లా ముస్లిం హక్కుల పోరాటసమితి ఆధ్వర్యంలో శాలువాలు కప్పి సన్మానించారు. ఈ సందర్భంగా మెదక్ జిల్లా ముస్లింహక్కుల పోరాట కమిటీ ప్రధాన కార్యదర్శి సలీం తమ ప్రాంతంలో కులమతాలకతీతంగా పండుగలు జరుపుకుంటామని ఏనాడు ఏ పండుగలలో ఘర్షణలు జరగలేదని వివరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ముస్లింలు మజార్, ఖాజి, మధీల్, అమార్, చాంద్‌పాషా, వసీం తదితరులు పాల్గొన్నారు.

'పండుగలు శాంతియుతంగా జరుపుకోవాలి'

టేక్మాల్: పండుగలు, వేడుకలను సామరస్యంగా జరుపుకోవాలని 99 ఆర్ఏఎఫ్ అసిస్టెంట్ కమాండెంట్ సంతోష్‌కుమార్ అన్నారు. గురువారం మండల కేంద్రమైన టేక్మాల్‌లో స్థానిక పోలీసులతో కలిసి పురవీధులగుండా కవాతు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం టేక్మాల్ పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐ ఎల్లాగౌడ్‌తో కలిసి సంతోష్‌కుమార్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఆర్ఏఎఫ్ ఇన్‌స్పెక్టర్లు మురళీధర్, సురేందర్‌పాల్, ఉదయ్ వీర్‌సింగ్, స్థానిక ఏఎస్ఐ సత్యనారాయణ, పోలీస్ సిబ్బందితో పాటు రాపిడ్ యాక్షన్ ఫోర్స్ సిబ్బంది పాల్గొన్నారు.

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9703018476

◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 8121626268

◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985406529



అవగాహనా సదస్సులో మాట్లాడుతున్న ఎక్సైజ్ సీఐ గోపాల్

'మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలి'

మెదక్ అర్బన్: మంచి భవిష్యత్తును నాశనం చేసే మత్తుపదార్థాలకు దూరంగా ఉండాలని మెదక్ సర్కిల్ ఎక్సైజ్ సీఐ గోపాల్ పేర్కొన్నారు. స్థానిక ఇందిర ప్రియదర్శిని మహిళా డిగ్రీ కళాశాలలో విద్యార్థులకు డ్రగ్స్‌పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చెడుఅలవాట్లకు ఆకర్షితులు కావొద్దని, ఒకసారి డ్రగ్స్‌అలవాటైతే మానడం అసాధ్యమని, దానిబారిన పడకుండా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అమరావతి, సీనియర్ ఇన్‌స్పెక్టర్ శ్యామ్‌రావు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

'అన్నదానం మహాదానం'



సాయిమందిరంలో అన్నదానం జరుగుతున్న దృశ్యం

చిన్నశంకరంపేట: అన్నదానం మహాదానమని ముదిరాజ్‌సంఘం మండలశాఖ అధ్యక్షుడు మేడి పెంటయ్య అన్నారు. గురువారం మండల కేంద్రంలో షిరిడీసాయి మందిరంలో ఎస్టీ హాస్టల్‌వార్డెన్ జనార్దన్, మెకానిక్ నాగరాజురెడ్డిల సౌజన్యంతో అన్నదానం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆలయకమిటీ సభ్యులు జాల శ్యామ్, నరేష్‌గౌడ్, మల్లేశం, గద్దర్, దర్జి శివుడు, జాల రవి, శ్రీనివాస్‌గౌడ్, మేడి రవి, అన్నపూర్ణతో పాటు పాల్గొన్నారు.

'అన్ని సంపదల్లో అరోగ్యమే మిన్న'



మొక్కను నాటుతున్న ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ

చిన్నశంకరంపేట: అన్ని సంపదల్లో అరోగ్య సంపదే మిన్న అని ప్రత్యేకాధికారి లక్ష్మీనారాయణ అన్నారు. గురువారం మండల కేంద్రంలోని ఎంపీపీ సమావేశ మందిరంలో హరితహారం సమీక్ష సమావేశం జరిగింది. అనంతరం ఆయా గ్రామాల్లో జరిగిన హరితహారం కార్యక్ర మాల్లో పాల్గొని మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో బాల, ఈవోపీఆర్డీ కోటిలింగం, డిప్యూటీ తహసీల్దార్ చంద్ర శేఖర్, ఆయాశాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నివారణ మాత్రల పంపిణి



నులిపురుగు నివారణ మాత్రలు పంపిణీ చేస్తున్న ఆరోగ్య సిబ్బంది

హవేళీఘణపూర్: గురువారం మండల పరిధిలోని పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాల్లో జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నులిపురుగు నివారణ మాత్రలు 1 నుంచి 19 సంవత్సరాల గల పిల్లలందరికీ నివారణ నిర్మూలన మాత్రలు పంపిణీ చేశారు. గింది. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్లు, ఉపాధ్యాయులు బాల కిషన్, భాస్కరెడ్డి, అశోక్, సంతోష్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, శివకుమార్, సర్పంచ్ సునితాశ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

'సెప్టెంబర్ 1వ తేదీన చీకటి దినంగా పరిగణిస్తాం'



కార్యక్రమంలో మాట్లాడుతున్న నేత సంగయ్య

పాపన్నపేట: సెప్టెంబర్ 1వ తేదీన చీకటిదినంగా పరిగణిస్తామని తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయసంఘాల పోరాటకమిటీ నాయకుడు సంగయ్య పేర్కొన్నారు. గురువారం కంట్రీబ్యూటరీ పెన్షన్ విధానాన్ని రద్దు కోరుతూ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యాయ సంఘాల పోరాటకమిటీ ఆధ్వర్యంలో మండల కేంద్రం పాపన్నపేటలో వందల సంఖ్యలో ఉపాధ్యాయులు ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ సంఘాల నేత సంగయ్య మాట్లాడారు. ధర్నా, రాస్తారోకో అనంతరం స్థానిక తహసీల్దార్‌కు వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మండల నాయకులు బాగయ్య, బాల్‌రాజు, రమేశ్, ఎల్లయ్యతో పాటు తదితర ఉపాధ్యాయ సంఘ నేతలు పాల్గొన్నారు.

'పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలి'

హవేళీఘణపూర్: సీపీఎస్ పెన్షన్ పథకాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని టీపీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కొండల్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు సీపీఎస్ రద్దు చేయాలని స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో డిప్యూటీ తహసీల్దార్ తారాబాయికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పద్మారావు, టీపీటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి సంగయ్య, జిల్లా ఉపాధ్యక్షుడు కామిని రమేశ్, ఉపాధ్యాయులు ప్రవీణ్, కిషన్, సీతల్‌సింగ్, భూషణం, గణేష్, ప్రభు, పరుశురాం, నాగరాజు, వరప్రసాద్, శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎంఈవోకు సన్మానం

మెదక్ రూరల్: మెదక్ మండల విద్యాధికారిగా బాధ్యతలు స్వీకరించిన నీలకంఠంను గురువారం ఉపాధ్యాయ సంఘాలు ఘనంగా సన్మానించాయి. పీఆర్టీయూ మెదక్, హవేళీఘణపూర్ మండలాల నేతల ఆధ్వర్యంలో ఎంఈవోను పూలమాల శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మండల అధ్యక్ష కార్యదర్శులుసతీష్‌రావు, చంద్రశేఖర్, హవేళీఘణపూర్ అధ్యక్ష కార్యదర్శులు సంతోష్, రఘులతోపాటు ఉపాధ్యాయులు మనోహర్, సత్యనారాయణరెడ్డి, శ్రీహరి, రవి, రామకృష్ణ, శ్రీనివాస్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.

పోచంపాడుకు తరలిన టీఆర్ఎస్ నాయకులు

టేక్మాల్: అందోల్ ఎమ్మెల్యే బాబుమోహన్ ఆధ్వర్యంలో టేక్మాల్ మండల టీఆర్ఎస్ నాయకులు పోచంపాడు రిజర్వాయర్‌కు గురువారం ఉదయం తరలివెళ్లారు. మండల టీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు సయ్యద్‌యూసుఫ్‌తో పాటు మండలంలోని నాయకులు రవికుమార్, రమేశ్, విష్ణు, భూమయ్య, శ్రీనివాస్‌రెడ్డిలతో తదితరులు పోచంపాడుకు తరలివెళ్లినట్లు మండలపార్టీ అధ్యక్షుడు యూసుఫ్ తెలిపారు.



పోచంపాడుకు తరలివెళ్తున్న మండల టీఆర్ఎస్ నాయకులు

బూర్గుపల్లిలో భూ రికార్డుల పరిశీలన

హవేళీఘణపూర్: భూరికార్డుల పరిశీలనకు రైతులందరూ సహకరించాలని తహసీల్దార్ సత్యనారాయణ పేర్కొన్నారు. గురువారం మండల పరిధిలోని ఆయా గ్రామాల్లో నిర్వహిస్తున్న భూ రికార్డుల ప్రక్షాళన కార్యక్రమాన్ని తనిఖీ చేశారు.

'చట్టసభల్లో బీసీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పించాలి'



ధర్నాలో మెదక్ జిల్లా బీసీ కమిటీ నాయకులు

మెదక్ అర్బన్: చట్టసభల్లో బీసీలకు 50శాతం రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేస్తూ గురువారం ఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిర్వహించిన మహా ప్రదర్శనలో మెదక్ జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మెదక్ పట్టణ బీసీసంఘం అధ్యక్షులు గోవింద్‌రాజ్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మెదక్‌జిల్లా కమిటీ సభ్యులు అంకం రవీందర్, ఉసిరికెపల్లి తిరుపతి, గౌస్‌ఖురేషి, చింతల శ్రీనివాస్, రాజేశం, స్వామి, నారాయణ, సిద్దిరాములు, నరేం దర్‌గౌడ్, శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువులు కాదు.. చావులే

నారాయణ ఇంటర్ కళాశాలపై చర్యలు తీసుకోవాలి: ఎస్ఎఫ్ఐ

మెదక్ అర్బన్: కార్పొరేట్ విద్యాసంస్థల్లో చదువుల ఒత్తిడితో ఎంతోమంది విద్యార్థులు బలవన్మరణం చేసుకుంటున్నారని, ఈ కళాశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ గురువారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బస్వరాజు మాట్లాడుతూ నిబంధనలు పాటించకుండా విచ్చలవిడిగా క్యాంపస్ ఏర్పాటు చేసి విద్యను వ్యాపారం చేస్తున్నా ఇంటర్‌బోర్డు అధికారులు చర్యలు చేపట్టక వారికి వత్తాసు పలుకుతున్నట్లు వివరిస్తున్నారన్నారు. నారాయణ కళాశాలలో సిబ్బంది పెట్టే మానసికవేదన తట్టుకోలేక శ్రావ్య అనే విద్యార్థిని ఆత్మహత్య చేసుకోవడం బాధాకరమన్నారు. వెంటనే ఈ కళాశాలపై చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు నీలంబాబు, దాస్, మండల కార్యదర్శి అరవింద్, మమత, శ్రావణి, రమేష్, అరుణ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి: ఎమ్మార్పీఎస్



ధర్నా నిర్వహిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

మెదక్ రూరల్: ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కలెక్టరేట్ వద్ద ధర్నా నిర్వహించారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలుచేస్తూ బైఠాయించారు. అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ జిల్లా ఇన్‌చార్జి నాగార్జున మాట్లాడుతూ ఏబీసీడీ వర్గీకరణ జీవోను ప్రస్తుత పార్లమెంటు సమావేశాల్లోనే బిల్లుపెట్టి, చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాసాయిపేట యాదగిరి, బుషన్నగారి మురళీ, అస్త్రగల్ల బాల్‌రాజ్, మ్యారల్ల కిషన్, శేఖర్, ఎంఎస్ఎఫ్ సింహాచలం, మధు, ప్రభాకర్, నగేష్, నాని తదితరులు పాల్గొన్నారు.

పంచముఖి ఆలయంలో హోమం

మెదక్ అర్బన్: పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో గురువారం మాణిక్‌ప్రభు శిష్యబృందంచే మన్యసూక్తహోమాన్ని ఘనంగా నిర్వహించారు. గురువారం ఉదయం స్వామికి ఆవుపాలతో పంచామృత అభిషేకం, అలంకరణ, పుణ్యహవచనం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. మధ్యాహ్నం హోమం చేశారు. ఈ కార్యక్రమంలో బాలమార్తాండ శయనది మహారాజ్, అరవిందచారి, రాంగురూజీ, కిరణ్‌గురూజీ తదితరులు పాల్గొన్నారు.



పంచముఖి ఆంజనేయస్వామి ఆలయంలో హోమం నిర్వహిస్తున్న దృశ్యం

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి

- ప్రకటనలు ఇచ్చేందుకు.. 9703618706
- దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 8121626268
- మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9985410927



భుజరంపేటలో విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పీడీ సీతారామారావు

రోగాలకు మూలం బహిరంగ విసర్జన

• డీఆర్‌డీవో పీడీ సీతారామారావు

కౌడిపల్లి: గ్రామాల్లో బహిరంగ మలవిసర్జన చేయడం కారణంగానే రోగాలు సంభవిస్తున్నాయని డీఆర్‌డీవో పీడీ సీతారామారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని భుజరంపేటలో నిర్వహించిన బహిరంగ సమావేశంలో గ్రామస్థులకు అవగాహన కల్పించారు. బహిరంగ మలవిసర్జన చేయడంతో దోమలు, ఈగలు, వివిధ రకాల సూక్ష్మజీవులు ఆహార పదార్థాలపై చేరి కాలుష్యాన్ని వెదజల్లుతాయన్నారు. విషపూరితమైన పదార్థాలను తీసుకోవడంతో ప్రాణాంతకమైన దీర్ఘకాలిక వ్యాధుల వస్తాయని తెలిపారు. ప్రతి ఇంటికి మరుగుదొడ్లు నిర్మించుకొంటే అందరికీ మంచిదన్నారు. విద్యార్థులు ఇంట్లో మరుగుదొడ్లు నిర్మిస్తేనే బడికి పోతామని తల్లిదండ్రులను డిమాండ్ చేయాలన్నారు. అంతకుముందు భుజరంపేట గ్రామంలో మహిళా సంఘాలు, విద్యార్థులు ర్యాలీ నిర్వహించి, వీధులను శుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో డీపీవో హనూక్, ఐఎస్‌పీ ప్రొఫెసర్లు డాక్టర్ శశిధర్, శారధ, దేవ్‌రాజ్ భట్టాచార్య, ఎంపీడీవో సత్యనారాయణ, ఏపీఎం సంగమేశ్వర్, ఏపీవో అంజిరెడ్డి, ఉపసర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, నాయకులు నాయికోటి లింగం, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సంపూర్ణ పారిశుధ్యానికి మహిళలు నడుం బిగించాలి

సంపూర్ణ పారిశుధ్యం సాధించడంలో మహిళల పాత్ర ముఖ్యమైందని డీఆర్‌డీవో పీడీ సీతారామారావు పేర్కొన్నారు. గురువారం మండలంలోని భుజరంపేట పంచాయతీ కార్యాలయంలో మహిళా సంఘాల సమావేశంలో ఆయన పలు సూచనలిచ్చారు. ప్రజల్లో పారిశుధ్యంపై చైతన్యం తీసుకురావలన్నారు. నీటి కాలుష్యం, మురుగు నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రతలు పాటించాలన్నారు. చెత్తచెదారం ఆరుబయట వేయకుండా డంప్‌యార్డులకు తరలించేందుకు ఇంటింటికీ డస్ట్‌బిన్‌లను ఏర్పాటు చేసుకోవాలన్నారు.

ఘనంగా గ్రంథాలయ దినోత్సవం

నర్సాపూర్: పట్టణ సమీపంలోని బీవీఆర్‌ఐటీ కళాశాలలో గురువారం 125వ జాతీయ గ్రంథాలయ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. కళాశాల సెంట్రల్ లైబ్రేరిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో భారతదేశ గ్రంథాలయ పితామహుడు పద్మశ్రీ డాక్టర్ రంగనాథం చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన జన్మదినం సందర్భంగా నిర్వహించే గ్రంథాలయ దినోత్సవంలో కళాశాల ప్రిన్సిపాల్ కృష్ణారెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు, యువతకు గ్రంథాలయాలు ఎంతో ముఖ్యమన్నారు. ప్రతి ఒక్కరూ గ్రంథాలయాలకు వెళ్లడం అలవర్చుకోవాలన్నారు. విజ్ఞానాన్ని పెంపొందించుకోవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్ శ్రీనివాస్‌రెడ్డి, డైరెక్టర్ వెంకటేశ్వర్లు, డీజీఎం కాంతారావు, ఏవో బాపిరాజు, అశోక్‌రెడ్డి, లైబ్రెరీ సిబ్బంది తదితరులున్నారు.

మినీ ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్ ధ్వంసం

చిలప్‌చెడ్: మండలంలోని అజ్జమర్రి గ్రామంలో అంగన్‌వాడీ కేంద్రం వద్ద గల మినీ ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టారు. దీంతో విద్యార్థులకు నీటి సమస్య ఏర్పడిందని గ్రామస్థులు తెలిపారు. గురువారం వారు మాట్లాడుతూ అంగన్‌వాడీ పిల్లల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన మినీ ప్లాస్టిక్ వాటర్ ట్యాంక్‌ను గుర్తు తెలియని వ్యక్తులు పగులగొట్టడం వల్ల తాగడానికి నీరు కరువై బోరుబావుల వద్దకు వెళ్లాల్సి వస్తోందని అంగన్‌వాడీ టీచర్ ప్రమీల తెలిపారు. గ్రామ పంచాయతీ విడుదల చేసే నీటిని భోజనానికి ఉపయోగిస్తున్నామన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కొత్త వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయాలని గ్రామస్థులు కోరుతున్నారు.

శివాలయంలో జలాభిషేకం

కొల్చారం: మండలంలోని పైతెర గ్రామంలో గురువారం గ్రామస్థులు పెద్ద ఎత్తున శివాలయంలో ప్రత్యేక పూజలతో జలాభిషేకం నిర్వహించారు. వర్షాలు సంవృద్ధిగా కురిసి పంటలు పండాలని రైతులు మొక్కులు చెల్లించుకున్నారు. ఈ ఏడాది వర్షాలు పడకపోవడంతో రైతులు పెద్ద ఎత్తున పాల్గొని జలాభిషేకం చేపట్టారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎంపీటీసీల ఫోరంకార్యదర్శి చంద్రశేఖర్‌రెడ్డి, సర్పంచ్‌సునంద, తదితరులున్నారు.

అసంపూర్తిగా పాఠశాల భవన నిర్మాణం

• సరిపడా గదులు లేక ఇబ్బంది పడుతున్న విద్యార్థులు • రాత్రిపూట మందు బాబులకు అడ్డాగా మారిన బడి • పట్టించుకోని అధికారులు

నర్సాపూర్: అసంపూర్తిగా పాఠశాల భవనం నిర్మించడంతో విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గ కేంద్రమైన నర్సాపూర్‌లో రెండేళ్లుగా ఓ పాఠశాల అదనపు గదుల నిర్మాణ పనులు నిలిచిపోయి పట్టించుకునే వారు లేరు. దీంతో విద్యార్థులు పడరాని పాట్లు పడుతున్నారు. పాఠశాలలో 6నుంచి 10వరకు తరగతులున్నాయి. పైగా తెలుగు, ఇంగ్లీషు, ఉర్దూ మీడియంలో కూడా ఇక్కడ విద్యాబోధన జరుగుతుంది. దీంతో అన్ని మీడియంలకు చెందిన వారు 384 మంది విద్యార్థులు ఉన్నారు. వీరందరికీ 15 తరగతి గదులుండాల్సి ఉండగా ప్రస్తుతం కేవలం ఏడు మాత్రమే ఉన్నాయి. ఈ విషయం గుర్తించి మూడేళ్ల క్రితం అదనపు గదుల నిర్మాణానికి రూ.13.50లక్షలు మంజూరు చేశారు. దీంతో ప్రస్తుత పాఠశాల పై అంతస్తులో అదనపు గదుల నిర్మాణానికి పనులు చేపట్టారు. అయితే శ్లాబ్, ఇతర పనులు పూర్తి చేసి కిటికీలు, తలుపులు, నేలపై బండలు వేయడం తదితర పనులను కాంట్రాక్టర్ మధ్యలోనే నిలిపివేశాడు.





నిర్మాణం పూర్తి చేయకుండా వదిలేసిన గదులు, మద్యం తాగి పడేసిన సీసా, గ్లాసులు

దీంతో రెండు సంవత్సరాలుగా అసంపూర్తిగానే భవనం ఉంది. దీంతో విద్యార్థులకు ప్రస్తుతం ఉన్న గదులు సరిపోక వరండాలో తరగతులు నిర్వహించాల్సి వస్తోంది. పైగా ఇంగ్లీషు, తెలుగు మీడియం విద్యార్థులకు వేర్వేరుగా తరగతులు నిర్వహించాల్సి ఉండగా గదులు లేక ఒకే గదిలో క్లాసులు నిర్వహించాల్సిన పరిస్థితి ఉంది. కాగా అసంపూర్తిగా నిర్మించిన భవనానికి కిటికీలు, తలుపులు లేకపోవడంతో రాత్రి మద్యం ప్రియులకు అడ్డాగా మారిందని స్థానికులు ఆరోపిస్తున్నారు. పాఠశాల ముగిసిన తరువాత అటువైపు ఎవరూ వెళ్లకపోవడంతో మద్యం ప్రియులకు అనువుగా మారింది. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి అసంపూర్తిగా ఉన్న పాఠశాల భవనాన్ని పూర్తి చేసి విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని పాఠశాల కమిటీ అధ్యక్షుడు పద్మారావు కోరారు.

విద్యార్థులకు నట్టల నివారణ మందుల పంపిణి

నర్సాపూర్: నట్టల నివారణ దినోత్సవం సందర్భంగా గురువారం ప్రభుత్వ పాఠశాలలో నట్టల నివారణ మందులను పీహెచ్‌సీ సిబ్బంది ఆధ్వర్యంలో పంపిణీ చేశారు. ప్రతి పాఠశాలకు వెళ్లి విద్యార్థులకు నట్టల నివారణ మందులను అందజేశారు. 15సంవత్సరాల లోపు పిల్లలు ఖచ్చితంగా ఆరు నెలలకోసారి ఈ నట్టల నివారణ మందులను వేసుకోవాలని సూచించారు.



కౌడిపల్లిలో విద్యార్థులకు నట్టల నివారణ మాత్రలు వేస్తున్న ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి

కౌడిపల్లిలో

కౌడిపల్లి: మండలంలోని అన్ని పాఠశాలల్లో నులిపురుగుల నివారణ మాత్రలను పంపిణీ చేశారు. గురువారం డాక్టర్ శోభన, సిబ్బంది ఆయా పాఠశాలల విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను సరఫరా చేశారు. మండల కేంద్రంలోని ప్రాథమిక, ఉన్నత పాఠశాలల్లో ఎంపీపీ అధ్యక్షురాలు చిలుముల పద్మానర్సింహారెడ్డి విద్యార్థులకు మాత్రలను వేశారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయుడు దిలీప్‌సింగ్‌ఠాగూర్, మధులత, చంద్రశేఖర్, జ్ఞానప్రకాశ్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

చిలప్‌చెడ్‌లో

చిలప్‌చెడ్: మండలంలోని అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు, పాఠశాలల్లో నులిపురుగుల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులకు నివారణ మాత్రలను అందజేశారు. ఈ సందర్భంగా హెల్త్ సూపర్‌వైజర్ మార్తా మాట్లాడుతూ తొమ్మిది నెలల నుంచి 15సంవత్సరాల బాలబాలికలకు నివారణ మాత్రలను వేస్తున్నట్లు తెలిపారు. ఈనెల 23వ తేదీ వరకు మాత్రలు వేస్తామని చెప్పారు. ఎంఈవో చంద్రశేఖర్ చండూర్ పాఠశాలను సందర్శించి విద్యార్థులకు మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, అంగన్‌వాడీ టీచర్లు, ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

‘తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి చేస్తా’

కౌడిపల్లి: కౌడిపల్లి, చిలప్‌చెడ్ మండలాల్లో అన్ని గ్రామాలు, గిరిజన తండాల్లో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కృషి చేస్తానని మండల పరిషత్ అధ్యక్షురాలు చిలుముల పద్మానర్సింహారెడ్డి పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని దళిత కాలనీలో పంచాయతీ నిధులతో బోరుబావిని తవ్వించారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి సహాయ సహకారాలతో ఇప్పటి వరకు తునికి మహాత్మజ్యోతిబాపూలే గురుకులంలో, భుజరంపేట, సదాశివునిపల్లి, కంచన్‌పల్లి, కూకుట్లపల్లి, వెల్మకన్న, మహ్మద్‌నగర్, ధర్మాసాగర్, చండూర్, చిట్కూల్, గౌతాపూర్, ఫైజాబాద్, అజ్జమర్రి, బండపోతుగల్ తదితర గ్రామాల్లో అదనపు నిధులతో తాగునీటి సమస్యను పరిష్కరించడం జరిగిందన్నారు. అదేవిధంగా గిరిజన తండాల్లో కూడా తాగునీటికి ప్రత్యామ్నాయ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో



కౌడిపల్లి దళిత కాలనీలో బోరును వేయిస్తున్న ఎంపీపీ పద్మానర్సింహారెడ్డి

కౌడిపల్లి ఎంపీటీసీ గొర్రె శ్యామలరవి, వార్డు సభ్యులు ఏసు, నాయకులు జాలిగారి లచ్చయ్య, పెంటాగౌడ్, కిష్టయ్య, గడ్డమీది శ్రీను, రాములు, బ్యాగరి ఎల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉపాధ్యాయ సంఘాల ర్యాలీ

నర్సాపూర్: నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో నర్సాపూర్‌లో ర్యాలీ నిర్వహించి ఆర్డీవో వెంకటేశ్వర్లు, తహసీల్దార్ మనోహర్‌చక్రవర్తికి వినతిపత్రం అందజేశారు. గురువారం టీఎస్‌యూటీఎఫ్, ఎస్‌టీఎఫ్, టీటీయూ, టీపీటీఎఫ్ తదితర ఉపాధ్యాయ సంఘాలు ఎంఈవో కార్యాలయం నుంచి ఆర్డీవో, తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించారు. అనంతరం కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని ప్రవేశపెట్టాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా సంఘాల నాయకులు శ్రీనివాస్‌రావు, మోయిజోద్దిన్, సామ్యానాయక్, శ్రీనివాస్, రాంసింగ్, సుందర్‌రాజ్, చందర్, చరణ్‌సింగ్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన నాయకులు

నర్సాపూర్: నిజామాబాద్ జిల్లా శ్రీరాంసాగర్ ప్రాజెక్టు వద్ద ముఖ్యమంత్రి కేసీఆర్ పాల్గొనే సభకు నర్సాపూర్ నుంచి టీఆర్ఎస్ నాయకులు తరలివెళ్లారు. టీఆర్ఎస్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు మురళీధర్‌యాదవ్, రాష్ట్ర నాయకుడు కిషన్‌రెడ్డి, పార్టీ మండలాధ్యక్షుడు బోగచంద్రశేఖర్, సర్పంచులు పరమేశ్వర్ రాజు, శంకర్, శంకరయ్య, లక్ష్మీనారాయణతో పాటు పలువురు తరలివెళ్లారు.

కొల్చారం

కొల్చారం: సీఎం సభకు మండలం నుంచి టీఆర్ఎస్ నేతలు వాహనాల్లో భారీగా తరలివెళ్లారు. సీఎం కేసీఆర్ నిర్వహించిన బహిరంగ సభకు కొల్చారం మండలంలోని ముఖ్య నాయకులు తరలివెళ్లారు. వారిలో టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శేఖర్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాజాగౌడ్, సంగమేశ్వర్, కృష్ణ తదితరులు ఉన్నారు.

ఎల్ఐసీ చెక్కు అందజేత

నర్సాపూర్: ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయిన వ్యక్తి కుటుంబానికి జీవిత భీమా సంస్థ తరపున డెవలప్‌మెంట్ అధికారి ఎల్.శ్రీనివాస్ ఇన్సూరెన్సుకు సంబంధించిన రూ.లక్షా43వేల చెక్కును అందజేశారు. గురువారం చనిపోయిన గాదరి సత్యనారాయణ ఇంటికి వెళ్లి అతడి భార్య కళావతికి చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏజెంట్ పోతరాజు కూడా ఉన్నారు.

❖ ఆంధ్రజ్యోతికి ఫోన్ చేయండి
◆ ప్రకటనలు ఇచ్చేందుకు.. 9703618706
◆ దినపత్రిక చందాదారుడిగా చేరేందుకు.. 8121626268
◆ మీ ప్రాంత సమస్యలను మాకు చెప్పేందుకు.. 9440448764


వెంకటేశ్వర టాకీస్
జయ జానకి నాయక

వర్షమొస్తే పాఠశాల బంద్ !

- పాఠశాలను మంజూరు చేయండి...
- ఎంఈవోకు విజ్ఞప్తి చేసిన రామాయపల్లి గ్రామస్థులు

తూప్రాన్: శిథిలావస్థలోని భవనం ఎప్పుడు కులుతుందో తెలియక వర్షమొస్తే పాఠశాలకు సెలవు ప్రకటిస్తున్నారని, పాఠశాలకు నూతన భవనం నిర్మిస్తేనే పిల్లల్ని బడికి పంపుతాం.. అంటూ విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన వ్యక్తం చేశారు. పాఠశాల భవనం మంజూరు చేయాలని ఎంఈవో నర్సింలుకు విజ్ఞప్తి చేశారు. మనోహరాబాద్ మండలం రామాయపల్లి ప్రాథమిక పాఠశాల భవనం శిథిలావస్థకు చేరుకుంది. పాఠశాల గదుల్లో పైకప్పులు పెచ్చులూడి పోతున్నాయి. వర్షాలకు గోడలు తడిసి ముద్దవుతున్నాయి. వర్షం వస్తే పాఠశాలకు సెలవు ఇస్తున్నారు. దీంతో పాఠశాల సమస్యను పరిష్కారించాలని రామాయపల్లి గ్రామస్థులు గురువారం తూప్రాన్‌లోని మండల విద్యా వనరుల కేంద్రంలో ఎంఈవో నర్సింలును కలిసి పాఠశాల భవనం మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. పాఠశాల ఇలాగే ఉంటే, పిల్లల్ని పాఠశాలకు పంపించమన్నారు. త్వరలో హైస్కూల్ నిర్మాణం పూర్తవుతున్నందున ప్రస్తుత హైస్కూల్ భవనాన్ని ప్రాథమిక పాఠశాలకు అందజేయనున్నట్లు ఎంఈవో నర్సింలు గ్రామస్థులకు వివరించారు. త్వరగా నిర్మాణాలు పూర్తి చేసి అప్పగించాలని వారు ఎంఈవోకు సూచించారు.


వర్షాలకు దెబ్బతిన్న తరగతి గది
(పెచ్చులూడిన తరగతి గది పైకప్పు)


నట్టల నివారణ మాత్రలను వేస్తున్న వైద్యాధికారి వినయ్‌కుమార్

నట్టల నివారణ మాత్రలు పంపిణీ

చేగుంట: మండలంలోని అన్ని పాఠశాలలు, అంగన్‌వాడీ విద్యార్థులకు నులిపురుగుల నివారణ మాత్రలను గురువారం పంపిణీ చేశారు. ప్రతి సంవత్సరం ఆగస్టు 10వ తేదిన డీవార్మింగ్‌డేగా పాటిస్తూ విద్యార్థులందరికీ నులిపురుగు నివారణ మాత్రలు వేస్తున్నారు. చేగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాల, వడియారం పాఠశాలలోని విద్యార్థులకు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డా.వినయ్‌కుమార్ ఆధ్వర్యంలో మాత్రలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీహెచ్‌వో బాలనర్సయ్య, హెచ్‌ఎం నర్సింహారెడ్డి, ఏఎన్‌ఎం స్వరూపరాణి, ఆశాకార్యకర్త శేకమ్మ, విద్యార్థులున్నారు.

వెల్దుర్తిలో

వెల్దుర్తి: జాతీయ నులిపురుగుల నివారణ దినోత్సవం సందర్భంగా నివారణ మాత్రలు విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమాన్ని గురువారం వెల్దుర్తిలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు వైద్య సిబ్బంది జ్యోతిలక్ష్మి మాత్రలు పంపిణీ చేశారు. నులిపురుగుల వల్ల చిన్నారులు ఆరోగ్య సమస్యలతో బాధపడుతారని తెలిపారు. రక్తహీనత, పోషకాహర లోపం, ఆకలి లేకపోవడం, బలహీనత, ఆందోళన, కడుపునొప్పి, వాంతులు, మలంలో రక్తం లాంటి వ్యాధులు సంక్రమిస్తాయన్నారు. వాటి నివారణకు మాత్రలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గణేష్, వైద్య సిబ్బంది తదితరులున్నారు.

సీపీఎస్ రద్దు చేయాలని టీపీటీఎఫ్ ధర్నా

వెల్దుర్తి: ప్రభుత్వం సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని గురువారం మండలకేంద్రంలో టీపీటీఎఫ్ ఆధ్వర్యంలో ఉపాధ్యాయులు ధర్నా నిర్వహించారు. మండల టీపీటీఎఫ్ అధ్యక్షుడు రామాగౌడ్ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ విధానం వల్ల ఉపాధ్యాయులకు ఎంతో నష్టం వాటిల్లుతుందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ ఉపాధ్యాయ సంఘం నాయకులు మధుసూదన్‌రెడ్డి, వెంకటేశం తదితరులు పాల్గొన్నారు.

చేగుంటలో

చేగుంట: కంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీం(సీపీఎస్) రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ ఐక్యపోరాట సమితి ఆధ్వర్యంలో తహసీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. చేగుంటలోని తహసీల్దార్ కార్యాలయం వరకు ఉపాధ్యాయులు గురువారం ర్యాలీగా వెళ్లి సీపీఎస్ విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ నినాదాలు చేశారు. పాతపెన్షన్ విధానాన్ని కొనసాగించాలని, సీపీఎస్ విధానం వల్ల లక్షా 25వేల మంది ఉద్యోగులకు ఇబ్బందులు కలుగుతున్నాయని పేర్కొంటూ తహసీల్దార్ విజయలక్ష్మికి వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు ముత్యాలు, రాష్ట్ర కౌన్సిలర్ రాంచందర్, ఉపాధ్యాయ సంఘాల నాయకులు మురళి, అశోక్, పరమేశ్వర్‌రెడ్డి, శశిధర్‌రెడ్డి, భూపాల్‌రెడ్డి, నమక్‌గౌడ్, కమల్‌కిషోర్, లక్ష్మీప్రసన్న, సుబేష్, చారితో పాటు వివిధ సంఘాలకు చెందిన ఉపాధ్యాయులు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

మాసాయిపేటలో బీసీ హాస్టల్ ఏర్పాటు చేస్తాం

- జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సుధాకర్

వెల్దుర్తి: ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఆదేశాల మేరకు మండలంలోని మాసాయిపేటలో బీసీ హాస్టల్‌ను తిరిగి మళ్లీ ఏర్పాటు చేస్తున్నామని జిల్లా బీసీ వెల్ఫేర్ అధికారి సుధాకర్ తెలిపారు. గురువారం హాస్టల్ ఏర్పాటు విషయమై గ్రామ సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి గ్రామస్థులతో మాట్లాడారు. గతంలో బీసీ హాస్టల్ ఉండేదని విద్యార్థుల కొరతతో ఎత్తివేశామన్నారు. ఎమ్మెల్యే మదన్‌రెడ్డి మాసాయిపేటలో హాస్టల్‌ను పునరుద్ధరించాలని సూచించడంతో ఇదివరకు కొనసాగిన భవనంలోనే హాస్టల్‌ను ఏర్పాటు చేస్తామన్నారు. నెల రోజుల్లో హాస్టల్‌ను ప్రారంభిస్తామని తెలిపారు. వసతి గృహం సొంత భవన నిర్మాణానికి స్థలం అందుబాటులో ఉండడంతో నిధులు మంజూరు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామస్థులు, టీఆర్ఎస్ నాయకులు సత్తయ్య, భిక్షపతి, లక్ష్మణ్‌గౌడ్, యాదగిరిగౌడ్, అశోక్, రామ్‌గోపాల్‌గౌడ్ పాల్గొన్నారు.

ఆడపిల్లలను రక్షిద్దాం.. చదివిద్దాం

- ఎంపీపీ అల్లి రమ

చేగుంట: ఆడపిల్లలను బతుకనిచ్చి చదివిద్దామని చేగుంట ఎంపీపీ అల్లిరమ పిలుపునిచ్చారు. సమగ్ర శిశుసంక్షేమశాఖ ఆధ్వర్యంలో మండలకేంద్రమైన చేగుంటలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీపీ అల్లిరమ మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఆడపిల్లలను రక్షించడానికి అనేక కార్యక్రమాలు ప్రవేశపెట్టగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వాటిని కొనసాగిస్తూ ఆడపిల్లల రక్షణకు అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఒక మహిళ ఆడపిల్ల వద్దనుకునే కోణం నుంచి బయటకు రావాలన్నారు. మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, వారికి అండగా అందరం ఉండామన్నారు. అనంతరం విద్యార్థులు కార్యక్రమానికి హాజరైన వారందరికీ రాఖీలు కట్టారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రమతో పాటు రామాయంపేట సీడీపీవో జ్యోతిర్మయి, జిల్లా చైల్డ్‌ప్రొటెక్షన్ అధికారి రామకృష్ణ, స్థానిక హెచ్‌ఎం నర్సింహారెడ్డి, అంగన్‌వాడి సూపర్‌వైజర్ లక్ష్మీనర్సమ్మ, కార్యకర్తలు రేణుక, పద్మా, స్వర్ణలత, సుగుణ, వాని, ఉపాధ్యాయులు సూపర్వప్రకాశ్‌గౌడ్, నిర్మల, రూబీ, మాధవి, శ్రీనివాస్, ధనుంజయ, విద్యార్థులు పాల్గొన్నారు.


చేగుంటలో మాట్లాడుతున్న ఎంపీపీ అల్లిరమ

మాసాయిపేటలో

వెల్దుర్తి: మండలంలోని మాసాయిపేటలో గురువారం కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బేటీ బచావో.. బేటీ పడావో కార్యక్రమాన్ని అంగన్‌వాడీ కేంద్రాల్లో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాలల సంరక్షణ అధికారి రామకృష్ణ, సర్పంచ్ మధుసూదన్‌రెడ్డి, అంగన్‌వాడీలు పాల్గొనగా విద్యార్థులు వారికి రాఖీలు కట్టారు. అనంతరం రామకృష్ణ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలో ఈ నెల ఏడు నుంచి రక్షా బంధన్ పురస్కరింపుకొని 12వ తేదీ వరకు అంగన్‌వాడీ విద్యార్థులతో రాఖీలు కట్టే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ అంజమ్మ, ఆయా అంగన్‌వాడీ కేంద్ర నిర్వాహకులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన టీఆర్ఎస్ శ్రేణులు

తూప్రాన్: నిజామాబాద్ జిల్లాలో నిర్వహిస్తున్న సీఎం కేసీఆర్ సభకు తూప్రాన్, మనోహరాబాద్ మండలాల నుంచి గురువారం టీఆర్ఎస్ శ్రేణులు భారీగా తరలివెళ్లారు. నిజామాబాద్ జిల్లా మెండోరా మండలం పోచంపాడు శివారులో ఎస్సారెస్పీ వద్ద ఎస్సారెస్పీ పునరుజ్జీవన పథకానికి ముఖ్యమంత్రి కేసీఆర్ శంకుస్థాపన చేసే భారీ బహిరంగ సభకు టీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ర్యాకల శేఖర్‌గౌడ్ ఆధ్వర్యంలో భారీగా తరలివెళ్లారు. ఈ సందర్భంగా మండలాధ్యక్షుడు శేఖర్‌గౌడ్ మాట్లాడుతూ, గజ్వేల్ నియోజకవర్గం నుంచి కేసీఆర్ సభకు భారీగా టీఆర్ఎస్ శ్రేణులు, రైతులను తీసుకెళ్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ రైతుల కోసం నిరంతరం శ్రమిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ శ్రీశైలంగౌడ్, డైరక్టర్లు నాగరాజు, మంగ్యానాయక్, మండల యూత్ అధ్యక్షుడు రమేష్‌గౌడ్, సర్పంచులు ప్రభాకర్‌రెడ్డి, సంజీవ, మాజీ సర్పంచులు కమ్మరి సత్యనారాయణ, బాలపోచయ్య, సుధాకర్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ కృష్ణాగౌడ్, పార్టీ నాయకులు పాండుగౌడ్, శ్రీనివాస్, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తూప్రాన్‌లో ఏబీవీపీ కళాశాలల బంద్

తూప్రాన్: పట్టణంలోని ఏబీవీపీ ఆధ్వర్యంలో నిర్వహించిన కళాశాల బంద్ గురువారం విజయవంతమైంది. రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన కేజీ టు పీజీ ఉచిత విద్యను వెంటనే అమలు చేయాలని, విద్యారంగ సమస్యలను పరిష్కరించాలని, పెండింగ్ స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని, పెంచిన డిగ్రీ ఫీజులు తగ్గించాలని డిమాండ్ చేస్తూ ఏబీవీపీ రాష్ట్ర వ్యాప్తంగా కళాశాల బంద్‌కు పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా తూప్రాన్‌లో ఏబీవీపీ నాయకులు కళాశాలల బంద్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏబీవీపీ నాయకులు సాయికుమార్, అశోక్, సతీష్, మహేశ్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ కేంద్రాల్లో హరితహారం

- చిన్నారులకు మొక్కలపై అవగాహన

తూప్రాన్: పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రాల్లో గురువారం హరితహారం కార్యక్రమం చేపట్టి చిన్నారులతో మొక్కలను నాటించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు మొక్కలను రక్షించాలని సూచించారు. పట్టణంలోని అంగన్‌వాడీ కేంద్రం ఏడులో అంగన్‌వాడీ టీచర్ ఇందిరా చిన్నారులకు మొక్కల సంరక్షణపై అవగాహన కల్పించారు.

'టీఆర్ఎస్‌తోనే కులవృత్తులకు గుర్తింపు'

తూప్రాన్‌రూరల్: కులవృత్తులకు టీఆర్ఎస్ ప్రభుత్వంలోనే గుర్తింపు లభిస్తోందని, ముఖ్యమంత్రి కేసీఆర్ కులవృత్తిదారుల సంక్షేమానికి అన్ని విధాలుగా చేస్తున్న కృషి మరువలేనిదని తూప్రాన్ మండల విశ్వబ్రాహ్మణ సంఘం నూతన అధ్యక్షుడు, మాజీ సర్పంచ్ కమ్మరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు సతీష్‌చారి విలేకరుల సమావేశంలో పేర్కొన్నారు. విశ్వకర్మల సంక్షేమానికి ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని, 50యేళ్ల వయసు దాటిన వృత్తిదారులకు పింఛన్లు ఇవ్వాలని వారు కోరారు. తూప్రాన్, మనోహరాబాద్ మండలాల్లో త్వరలోనే గ్రామ కమిటీలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.


తూప్రాన్ మండల కమిటీ ఏర్పాటు

విశ్వబ్రాహ్మణ సంఘం తూప్రాన్ మండల నూతన కమిటీని జిల్లా కన్వీనర్ మైలవరం రాములు ఆధ్వర్యంలో ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా కమ్మరి సత్యనారాయణ, ఉపాధ్యక్షుడిగా సరాఫ్ సతీష్‌చారి, కమ్మరి భిక్షపతి, ప్రధానకార్యదర్శిగా సుగుణాల నారాయణచారి ఎన్నికయ్యారు. కాగా కోశాధికారిగా కమ్మరి రాములు, సహాయ కార్యదర్శులుగా కమ్మరి నరహరిచారి, ప్రధాన సలహాదారులుగా మేడోజు బాలచారి, మంజోళ్ల వెంకటేశంచారి, సరాఫ్ అశోక్, వడ్ల భూమలింగం, నారాయణ చారి, కార్యవర్గ సభ్యులుగా రామాంజనేయులు, నాగరాజు, మురళి, క్రిష్ణమశ్చేంద్ర, వెంకటచారి, బ్రహ్మచారి, నరేందర్, భాస్కరాచారి, భూమనందం, వెంకటేష్, ప్రభాకర్, ఆచారి, అశోక్, కాశ విజయ్, లక్ష్మణ్, నాగరాజు, భూమలింగం, వడ్ల సంతోష్, దైవాదీనం, అశోక్‌చారి, ఆంజనేయులు, నర్సింహాచారి, బ్రహ్మచారి మొదలగువారు ఎన్నికయినట్లు ఆ సంఘం అధ్యక్షుడు సత్యనారాయణ తెలిపారు.

ఇప్పటి నుంచి పశువులకూ ఆధార్ నంబర్లు రానున్నాయి. వాటి అడ్రస్ ఆన్‌లైన్‌లో నమోదుకానున్నాయి. వాటి చెవులకు ఓ ట్యాగ్ ఏర్పాటు చేస్తారు. ప్రభుత్వం సబ్సిడీ ద్వారా కొనుగోలు చేసిన ప్రతి పశువు పూర్తి సమాచారం ఇక ఒక్క క్లిక్‌తో తెలుసుకోవచ్చు. పశువుల అక్రమ రవాణాకు చెక్ పెట్టేందుకు ఈ ప్రక్రియ ఎంతోగానూ ఉపయోగపడనుంది.




పశువులకూ.. ఆధార్ నంబర్



గోపాలమిత్రలకు ట్యాగ్‌లను అందజేస్తున్న ఉమ్మడి జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో రాంజీ

- చెవులకు 12అంకెల నంబర్‌తో పాటు బార్‌కోడ్
- ఆన్‌లైన్‌లో పశువులు, రైతుల వివరాలు
- గోపాలమిత్రలకు ట్యాబ్‌లు పంపిణీ • వారి ఆధ్వర్యంలోనే ట్యాగ్‌ల ఏర్పాటు
- మెసేజ్‌ల ద్వారా ఎప్పటికప్పుడు పశుపోషకులకు సంరక్షణ సమాచారం
- జిల్లాలో పూర్తైన శిక్షణ, ట్యాగ్‌ల ఏర్పాటు ప్రక్రియ త్వరలో ప్రారంభం



గజ్వేల్‌అర్బన్: మారుతున్న కాలానుగుణంగా మనుషులకు మాదిరిగానే పశువులకు సైతం ఆధార్‌ను కేటాయించనున్నారు. ఆధార్ సంఖ్యతో పాటు బార్‌కోడ్, యజమాని ఫోన్ నంబర్‌ను ఆన్‌లైన్‌లో అనుసంధానం చేయడం ద్వారా పశువులకు సంబంధించిన సంరక్షణ వివరాలను మెసేజ్‌ల రూపంలో వస్తాయి. స్వయం ఉపాధికిగాను కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు కోట్లాది రూపాయల బడ్జెట్ కేటాయించాయి. ప్రతి ఏడాది ఆవులు, గేదెలు కొనుగోలు చేసి లబ్ధిదారులకు సబ్సిడీపై ఇస్తున్నారు. వాటిని ఆర్థికాభివృద్ధికి ఉపయోగించకుండా చాలా మంది అమ్ముకుంటున్నారు. దీంతో ప్రభుత్వ లక్ష్యం నీరుగారుతుంది. ఆధార్ నంబర్‌తో పాటు బార్‌కోడ్ ట్యాగ్‌లు ఇవ్వడం వలన లబ్ధిదారుడు పాడిపశువులను అమ్ముకునే అవకాశం లేకపోగా పశుసంపద అక్రమ రవాణా నిరోధించడానికి ఇది దోహదపడుతుంది. ప్రతి పాడిపశువు చెవికి 12అంకెలు కలిగిన బార్‌కోడ్‌ను తగిలించనున్నారు. "ఇన్ఫర్మేషన్ నెట్‌వర్క్ ఫర్ ఎనిమల్ ప్రొడక్ట్" కమిటీ పథకం ద్వారా ఈ ప్రక్రియ అమలు చేయబోతున్నారు. దేశంలో గుజరాత్‌తో పాటు మన రాష్ట్రంలోని నల్లగొండ మదర్ డైయిరీ ద్వారా ఈ ప్రక్రియను ఇప్పటికే పూర్తి చేశారు. ఇందుకోసం గ్రామంలో పాడిపశువులకు సంబంధించిన సమాచారం సేకరించి కేంద్రప్రభుత్వ వెబ్‌సైట్‌లో నిక్షిప్తం చేయనున్నారు.

ఆధార్‌తో అనేక ప్రయోజనాలు

పాడిపశువులకు ఆధార్ కేటాయించడం ద్వారా వాటి సమాచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. కేంద్రప్రభుత్వం చేపడుతున్న ఈ కార్యక్రమంలో భాగంగా ఉమ్మడి మెదక్ జిల్లాలో 2012పశుగణన గణాంకాల ప్రకారం 3లక్షల 42వేల పశువులున్నాయి. వీటికి ఐనాఫ్ పథకం అమలు తీరు, పశుగణ అభివృద్ధి సంస్థ పర్యవేక్షణలో, గోపాలమిత్రల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం కొనసాగుతుంది. పశువు వయస్సు, రంగు, ఆరోగ్య పరిస్థితి యజమాని సెల్ నంబర్ తదితర అంశాల సమగ్ర సమాచారం ఆన్‌లైన్‌లో పొందుపర్చగానే సెంట్రల్ సర్వర్ నుంచి బార్‌కోడ్ వస్తుంది. దీని ద్వారా యజమానికి పశువుకు సంబంధించిన సమగ్ర సమాచారం తెలుసుకునేందుకు అవకాశం ఉంటుంది. పశువులకు రోగనిరోధక టీకాలు ఇవ్వాల్సిన సమయం, గర్భస్థ స్థితి, వాటికి ఇస్తున్న పోషకాహార వివరాలు, రైతుల సెల్‌ఫోన్‌కు మెసెజ్‌లు వస్తాయి. కేవలం ఒకసారి అంతకుమించి గర్భం దాల్చిన పశువులకు మాత్రమే ఈ ఆధార్ నెంబర్‌తో కూడిన బార్‌కోడ్ ట్యాగ్‌లను అందజేయనున్నారు.

పశువుల అక్రమ రవాణాకు చెక్

బార్‌కోడింగ్ వేయడం ద్వారా సబ్సిడీ ద్వారా వచ్చే పశువులు పక్కదారి పట్టకుండా అక్రమాలకు చెక్‌పెట్టే అవకాశం ఉంటుంది. పశువులకు అందాల్సిన పోషకాహార వివరాలను ఫోన్ ద్వారా యజమానికి తెలియజేస్తే ఐనాఫ్ పథకంలో ఒకసారి నమోదైన పశువుల వివరాలు చనిపోయే వరకు తెలుసుకునే వీలుంది. అంతేకాకుండా వీధుల్లో సంచరించే ఆవుల సంరక్షణ బాధ్యత కేంద్రప్రభుత్వానిదే. అందులో భాగంగా ఆవులు సంరక్షించేందుకు వీలుగా పునరావాస కేంద్రాలు ఏర్పాటు చేయనున్నారు. అదే విధంగా ఎక్కడైనా ఆవుల అక్రమ రవాణా సాగుతుంటే ఆ సమాచారాన్ని హెల్ప్‌లైన్ నంబర్‌కు అందజేస్తే అధికారులు చర్యలు తీసుకుంటారు.

జిల్లాలో పూర్తైన శిక్షణ

జిల్లాలో ఇప్పటికే 12 అంకెలతో పాటు బార్‌కోడ్ గల ట్యాగ్‌ల ఏర్పాటుకు సంబంధించిన శిక్షణను పశువైద్యాధికారులు, గోపాలమిత్రలకు అందజేశారు. ఉమ్మడి జిల్లాలోని దాదాపు 3లక్షల 42వేల పశువులకు ఈ ట్యాగ్‌లను ఏర్పాటు చేయనున్నారు. ఈ మేరకు శిక్షణను పూర్తిచేసిన అధికారులు త్వరలోనే గోపాలమిత్రలతో పాటు పశువైద్యాధికారులకు ట్యాబ్‌లను అందించనున్నారు. ట్యాబ్‌ల అందజేతతో ఈ ప్రక్రియ మరింత వేగవంతం కానుందని చెప్పవచ్చు.

ఉమ్మడి జిల్లాలో ఈ ప్రక్రియను ప్రారంభించాం

ఉమ్మడి జిల్లాలో ఈ ప్రక్రియను ఇప్పటికే ప్రారంభించాం. ప్రతి పశువుకు ఆధార్ నంబర్ కేటాయించేందుకు కేంద్రప్రభుత్వ ఆదేశాలకు అనుగుణంగా పని చేస్తున్నాం. ఉమ్మడి జిల్లాలో కొత్త జిల్లాలకు అనుగుణంగా గోపాలమిత్రలకు ఇప్పటికే శిక్షణను ఇచ్చాం. ప్రక్రియను ప్రస్తుతం మాన్యువల్‌గా చేస్తున్నారు. త్వరలో ట్యాబ్‌లు అందజేసి, ఆన్‌లైన్‌ను వేగవంతం చేస్తాం. ఈ విధానం పూర్తైతే పశుపోషకులకు వైద్యం మరింత చేరువ అవడంతో పాటు పశువుల ఆరోగ్యానికి సంబంధించిన వివరాలను అందజేయడం సులువు అవుతుంది. మనుషులకు పశువుల ద్వారా వచ్చే వ్యాధులకు సంబంధించి ఏవైనా పశువులు ఉంటే వాటి గుర్తింపుతో పాటు తొలగించేందుకు వీలుగా ఈ ప్రక్రియ దోహదం చేస్తుంది.

- రాంజీ, ఉమ్మడి మెదక్ జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ ఈవో

జిమ్మిక్కులు.. చిక్కులు



శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి చెందుతున్నా మూఢ నమ్మకాల చీకట్లు తొలగడం లేదు. ప్రజల అమాయకత్వాన్ని ఆసరాగా చేసుకొని బురిడీ బాబాలు పుట్టుకొస్తూనే ఉన్నారు. మంత్రాలు, మాయలతో ఇంకా మభ్యపెడుతూనే ఉన్నారు. వాటిపై అవగాహన లేకుంటే అనర్థాలే అని హెచ్చరిస్తున్నారు పరిశోధకులు. ప్రజల్లో మార్పునకు కృషి చేస్తున్నారు బ్రేక్ త్రూ సైన్స్ సొసైటీ (బీఎస్‌ఎస్) ప్రతినిధులు. 1991లో కోల్‌కాతా విశ్వవిద్యాలయం వైస్ చాన్సలర్ డాక్టర్ సుశీల్‌కుమార్ ముఖర్జీ తన స్నేహితులు ధ్రువ్ ముఖర్జీ, సౌమిత్రి బెనర్జీతో కలిసి బీఎస్‌ఎస్‌ను స్థాపించారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు సంస్థ ఆధ్వర్యంలో దేశంలోని వివిధ ప్రాంతాల్లో మూఢ నమ్మకాలకు వ్యతిరేకంగా ప్రచారం నిర్వహిస్తున్నారు. నగరంలోనూ కార్యక్రమాలు చేపడుతున్నారు.

సంస్థ లక్ష్యాలు.. ఉద్దేశాలు

గొప్ప శాస్త్రవేత్తల జీవితాలను విద్యార్థులకు, సమాజానికి తెలియజేయడం.. సైన్స్‌లో నైతిక విలువలను కాపాడడం ప్రధాన ఉద్దేశంగా సంస్థ బీఎస్‌ఎస్ పని చేస్తోంది. సైన్స్‌ను స్వార్థం, డబ్బు సంపాదన కోసం కాకుండా సమాజం కోసం ఉపయోగించాలనేదే ప్రధాన ధ్యేయం. దేశ వ్యాప్తంగా 23 రాష్ట్రాల్లో 70 వేల మంది వలంటీర్లు ఇందులో ఉన్నారు. తెలుగు రాష్ట్రాల్లో సుమారు 1500 మంది పని చేస్తున్నారు. సైన్స్‌పై సదస్సులు, సమావేశాలు, ప్రదర్శనలు, మూఢ నమ్మకాల గురించి వివరించడం, మిరాకిల్స్‌ను బయటపెట్టడం చేస్తున్నారు.

ఇవి తెలుసుకోండి...

- కాగుతున్న నూనె నుంచి బజ్జీలు తీయడానికి ముందే బురిడీ బాబాలు చేతులకు నూనె రాసుకుంటారు. దీని వల్ల చేతికి వేడి తగలడానికి సమయం పడుతుంది. కాగుతున్న నూనెలో ముంచిన చేయిని క్షణాల్లో బయటికి తీస్తే బొబ్బలు ఏర్పడవు.
- అగ్నిగుండంలో నడిచే ముందు కాళ్లను కడుక్కుంటారు. పాదం కింద పొర మందంగా ఉంటుంది. నిప్పులపై వారు పరుగెత్తుకుంటూ వెళ్తారు. వేడికి పాదానికి ఉన్న తేమ ఆరుతుంది కానీ వారికి ఏమీ కాదు. ఎక్కువ సేపు ఉంటే మాత్రం బొబ్బలు ఏర్పడుతాయి.
- చేతిపై నిప్పును వేసుకునే ముందు నూనె, నీటితో చేతిని తడుపుతారు. చర్మం కాలడానికి 5 నుంచి 6 సెకన్లు పడుతుంది. ఆ సమయంలోపే వారు నిప్పును రాసుకోవడం పూర్తి చేస్తారు.
- పొటాషియం పర్మాంగనేట్‌లో గ్లిజరిన్ వేస్తే మంట పెద్దగా వస్తుంది. ఒక్కసారిగా భగ్గుమంటుంది. మంత్రాల ద్వారా అంత మంట రాదు. కేవలం కెమికల్ రియాక్షన్ వల్ల మాత్రమే మంట వస్తుంది.

బేసిక్స్ సైన్స్‌పై తగ్గుతున్న పరిశోధనలు

ప్రపంచ వ్యాప్తంగా బేసిక్స్ సైన్స్‌పైన పరిశోధనలు తక్కువగా జరుగుతున్నాయి. ఆయా దేశాల ప్రభుత్వాలు ఎక్కువ మొత్తంలో నిధులు కేటాయించడం లేదు. దీంతో కొత్త ఆవిష్కరణలు రావడం లేదు. ఏప్రిల్ 22న ప్రపంచ వ్యాప్తంగా 600 ప్రధాన నగరాల్లో శాస్త్ర పరిశోధనలకు సరిపడా బడ్జెట్ కేటాయించాలని శాస్త్రవేత్తలు భారీ ప్రదర్శనలు నిర్వహించారు. మన దేశంలో బీఎస్‌ఎస్ ఆధ్వర్యంలో ప్రదర్శనలు జరిగాయి. బేసిక్స్ సైన్స్‌పై పరిశోధనలు లేకపోతే ప్రమాదకర పరిస్థితులు ఏర్పడతాయి.



బీఎస్‌ఎస్ ప్రదర్శన (ఫైల్)

1931లో సర్ సీవీ రామన్ తర్వాత భారతీయులెవరూ పరిశోధనల్లో నోబెల్ బహుమతిని సాధించలేక పోయారు.

బడ్జెట్‌లో నిధులు కేటాయించాలి




దేశ బడ్జెట్‌లో విద్యకు 10 శాతం, పరిశోధనలకు జీడీపీలో 3 శాతం కేటాయించాలి. ఐఐటీ, ఎన్‌ఐటీ, ఐఐఎస్‌ఈఆర్ లాంటి సంస్థలు నిధుల లేమితో కొట్టుమిట్టాడుతున్నాయి. రాజ్యాంగంలో పొందుపరిచిన 51ఎ (హెచ్)ఆర్టికల్‌ను అమలు చేయాలి. సైన్స్‌కు ప్రాముఖ్యత ఇవ్వాలి. బీఎస్‌ఎస్ ఆధ్వర్యంలో విద్యార్థులకు, ప్రజలకు శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్నాం.

-గంగాధర్, బీఎస్‌ఎస్ తెలుగు రాష్ట్రాల కన్వీనర్



నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' పనులకు శంకుస్థాపన చేస్తున్న సీఎం కేసీఆర్



పైలాన్‌ను ఆవిష్కరిస్తున్న కేసీఆర్

జన గోదారి

ఎస్సారెస్పీ 'పునరుజ్జీవ' సభ సక్సెస్

అన్నిదారులూ 'సాగర'ం వైపే.. ఎటూ చూసినా జనమే జనం.. వెరసి గోదారి జనసంద్రంగా మారింది. ముఖ్యమంత్రి కేసీఆర్ గురువారం నిజామాబాద్ జిల్లా పోచంపాడ్ వద్ద శంకుస్థాపన చేసిన ఎస్సారెస్పీ పునరుజ్జీవ పథకానికి రాష్ట్ర నలుమూలల నుంచి టీఆర్ఎస్ శ్రేణులతో పాటు అన్నదాతలు లక్షలాదిగా తరలొచ్చారు. అనంతరం నిర్వహించిన సభలో సీఎం కేసీఆర్ ప్రసంగం ప్రజలను విశేషంగా ఆకట్టుకుంది. మొత్తమ్మీద సీఎం 'పునరుజ్జీవ' సభ సక్సెస్ కావడంతో టీఆర్ఎస్ శ్రేణుల్లో నూతనోత్తేజం నెలకొంది.

- ఆంధ్రజ్యోతి, నిజామాబాద్



పోచంపాడ్ సభా వేదికపై ప్రజలకు సీఎం అభివాదం



తండ్రి ప్రసంగిస్తుండగా.. ఫొటో తీస్తున్న తనయ, నిజామాబాద్ ఎంపీ కవిత



ఎస్సారెస్పీ వద్ద భారీగా స్తంభించిన ట్రాఫిక్



సభలో కేసీఆర్‌కు ఆత్మీయ సన్మానం





మాట్లాడుతున్న మంత్రులు హరీశ్‌రావు, పోచారం



ఎండవేడిమికి తట్టుకోలేక పేపర్లను అడ్డు పెట్టుకున్న మహిళలు

What is 'BHARAT 22' ?

BANKING KNOWLEDGE / FINANCIAL AWARENESS

1. A 'PCR' can potentially help banks in credit assessment and pricing of credit as well as in making risk-based, dynamic and countercyclical provisioning. What is PCR?
a) Computer
b) Public Credit Registry (PCR)
c) Video Game d) Public Telephone
e) None of these

2. Consequent to the change in the Repo rate, the Marginal Standing Facility (MSF) rate stands adjusted to what per cent (August,2017) ?
a) 6.25 b) 3 c) 4 d) 9 e) 10

3. Consequent to the change in the Repo rate, the Reverse Repo rate under the LAF stands adjusted to _____ percent (August, 2017).
a) 5.75 b) 12 c) 14 d) 18 e) None of these

4. Repo rate under the Liquidity Adjustment Facility (LAF) is reduced by 25 basis points from 6.25 per cent to _____ per cent (August, 2017).
a) 3.5 b) 6.0 c) 9 d) 12 e) None of these

5. Cash Management Bills will have the generic character of which of the following ?
a) Cheques b) Treasury Bills
c) DDs d) Cash Certificates
e) Gift Cheques

6. The Reserve Bank of India, in consultati on with the Government of India, has iss ued eight tranches of Sovereign Gold Bo nds for a total value of how much till date?
a) Rs. 5400 crore b) Rs.1000 Crores
c) Rs.500 Crores d) Rs.100 Crores
e) None of these

7. It is recognised that declaration of a natural calamity is in the domain of the 'Sovereign'. Here 'sovereign' means what ?
a) Central / State Governments b) NGOs
c) Family Trusts d) Private Companies
e) None of these

8. Which banks names have been excluded from the Second Schedule to the Re serve Bank of India Act, 1934 recently?
a) State Bank of Bikaner and Jaipur, State Bank of Hyderabad,
b) State Bank of Mysore, State Bank of Patiala,
c) State Bank of Travancore
d) BharatiyaMahila Bank
e) All the above six banks

9. Bank Rate stands adjusted by 25 basis points from 6.50 percent to 6.25 percent with effect from which date ?
a) August 02, 2017 b) 15.8.2017
c) 24.7.17 d) 1.7.2017
e) None of these

10. Which categories come under 'priority sector' in banks?
a) Agriculture ; Micro, Small and Medium Enterprises (MSMEs)
b) Export Credit ; Education
c) Housing ; Social Infrastructure
d) Renewable Energy e) All the above

11. What is 'BHARAT 22' ? Give details ?
a) It is a new Exchange Traded Fund (ETF)
b) Bharat 22 consists of 22 stocks of CPSE's, PSB's & strategic holding of SUUTI
c) Bharat 22 is a well diversified portfolio with 6 sectors (Basic Materials, Energy, Finance, FMCG, Industrials & Utilities).
d) All the above e) None of these

12. What is the target under priority sector lending for Small and Marginal Farmers etc.?
a) 8% b) 12% c) 4% d) 15%
e) None of these

13. During the first financial year of operation, how much Export Credit will be sanctioned as loan per borrower to units having turnover of up to Rs. 100 crore for classification as priority sector?
a) Subject to a limit of up to Rs. 25 crore
b) Rs.50 Crores c) Rs.75 Crores
d) Rs.40 Crores e) None of these

14. Upto which amount, the Educational loans sanctioned to individualswill be eligible for priority sector lending?
a) upto Rs.10 lakh irrespective of the sanctioned amount
b) Rs.50 Lakhs c) Rs.40 Lakhs
d) Rs.25 Lakhs e) None of these

15. Government had decided to open six new DRTs at which places ?
a) Ernakulam (Kerala),
b) Bengaluru (Karnataka),
c) Hyderabad (Telangana),
d) Dehradun (Uttarakhand), Chandigarh (UT) and Siliguri (West Bengal).
e) All the above

16. Bank loans up to a limit of Rs. 15 crore can be sanctioned to borrowers for which purposes?
a) Solar based power generators,
b) Biomass based power generators
c) Wind mills, micro-hydel plants and
d) For nonconventional energy based public utilities viz. street lighting systems, and remote village electrification.
e) All the above

17. Priority sector loans given to which of the following borrowers will be considered under Weaker Sections category?
a) Small and Marginal Farmers
b) Artisans, village and cottage industries where individual credit limits do not exceed? 1 lakh
c) Scheduled Castes and Scheduled Tribes
d) Distressed farmers indebted to non-institutional lenders
e) All the above

18. The term "all-inclusive interest" includes which of the following?
a) Interest (effective annual interest)
b) Processing fees c) Service charges
d) All the above e) None of these

19. What is currency of South African?
a) Pound Sterling b) Yuan
c) Rand d) Shilling e) Yen

20. Banks are allowed, at the time of sancti on of project loans, to sanction a 'stand-by credit facility' to fund unforseen pro ject cost overruns, if needed. Such 'stand by credit facilities' are sanctioned at the time of initial financial closure, but disbursed only when?
a) When there is a cost overrun.
b) When there are floods
c) When there is cyclone
d) When there is earthquake
e) None of these

21. At present in RBI, how many Dy. Governors are working?
a) N.S.Vishwanathan
b) Dr. Viral V. Acharya
c) Shri B.P.Kanungo
d) All the above three e) None of these

22. Hathkargha Samvardhan Sahayata Scheme under which Government of India assists whom?
a) Textile mill owners
b) Weavers by bearing 90% of the cost of new looms
c) Steel factories d) Zinc miners
e) Coal mines

23. Under MUDRA scheme, weavers can avail how much loan with no requirement for any security whatsoever?
a) Rs.20 Lakhs
b) Ranging from Rs. 50,000/- to Rs. 10 lakh
c) Rs.30 Lakhs d) Rs.40 lakhs
e) None of these

24. What is the prime objective of holding National Handloom Day (2017) in Guwahati?
a) Environment protection
b) To empower women and girls
c) Girls marriage d) Road transport
e) None of these

25. Weavers' Service Centres (WSCs) will henceforth serve as a one-stop centre for weavers, providing which services?
a) Banking, passport,
b) Insurance, PAN card, c) Voter ID
d) AADHAAR e) All the above

BANK PO/ CLERKS EXAM SPECIAL

26. How many 28 WSCs are there under the Office of Development Commissioner (Handlooms), Ministry of Textiles, functioning in various parts of the country ?
a) 50 b) 28 c) 100 d) 75
e) None of these

27. Accepting the request of Dr. Arvind Pa nagaria to relieve him from the post of Vice-Chairperson, NITI Aayog w.e.f. 31. 08.2017, who is appointed in that post?
a) Rajiv Gauba b) Dr. Rajiv Kumar
c) DurgaShanker Mishra d) NK Sinha
e) Aruna Sundararajan

28. What is the current grading pattern of NAAC for accreditation?
a) A++, A+, A, grades
b) B++, B+, B, grades
c) C grade d) D grade e) All the above

